# బాయ్ బాయ్ గణేశా....





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 26 సెప్టెంబర్ 2026 పేజీలు : 8

## బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే

# సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





పదవ తరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులంతా ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికలతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా అధికారులతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం అన్ని వేళల్లో నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలన్నారు.

## శిథిలావస్థలో టీడబ్ల్యూపీఎస్ పాఠశాల భవనం

--నూతన భవనాలు నిర్మించాలని సర్పంచ్ డిమాండ్



## రిమ్స్ అగ్ని ప్రమాద ఘటన లోమృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు

గత సోమవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మూలగూడ గ్రామానికి చెం దిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శు క్రవారం పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూ ర్ మండలం మూలగూడ గ్రామానికి చేరుకున్న ప్రాజెక్టు అధికారి, చిన్నారి తల్లిదం డ్రులను కలిసి ఘటనకు సం బంధించిన వివరాలను అడి గి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా చిన్నారి మృతి ప ట్ల ప్రాజెక్టు అధికారి తీవ్ర వి చారం వ్యక్తం చేశారు. చి న్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభు త్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



## కడ్తాల్‌లో ఇంటింటికి సర్వే సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తం.



**సోన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించారు. అవసరమైన మందులు అందజేశారు. చికిత్స అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత టైర్లు, కూలర్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాయినాథ్, ఆశా వర్కర్లు సరోజ, సుజాత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).**ఖరీఫ్ పంటల కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కలిసి ఖరీఫ్ (వానాకాలం) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధి త శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమ న్వయంతో పనిచేస్తూ, పంట కొనుగోలును పకడ్బందీగా చేపట్టాల న్నారు. గతంలో క్షేత్రస్థాయిలో ఎదురైన అనుభవాల దృష్ట్యా తగిన ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని వివరించారు. వ్యవసాయ అధికారులు మండలాల వారీగా వివరాలు సేకరించి, తగినన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సామాగ్రి అంతా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, వ్యవసాయ అధికారి సుజాత, తూనికలు కొలతల అధికారి శంకర్, డిసిఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం సోదరులు



**సోనాల, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాల సందర్భంగా లౌకికత్వానికి, గంగా-జమునా తెహజీబ్‌కు భారతదేశం పెట్టింది పేరని మరోసారి నిరూపితమైంది. సోనాలలో అత్యంత వైభవంగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో ముస్లిం సోదరులు పాల్గొని తమ ఉదారతను, మత సామరస్యాన్ని చాటుకున్నారు. కులమతాలకు అతీతంగా గణనాథుని సేవలో భాగస్వాములవుతూ సామరస్య సందేశాన్ని అందించారు. స్థానిక వినాయక మండపం వద్ద పూజల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు, ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... "ఏళ్లుగా మేమంతా ఇక్కడ అన్నాదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్నాం. ప్రతి పండుగను మతాలకు అతీతంగా జరుపుకోవడం మా ఆనవాయితీ. ఈ రోజు ముస్లిం సోదరులు ముందుకు వచ్చి గణేశ్ ఉత్సవాల్లో భాగస్వాములు కావడం చాలా సంతోషకరం" అని హర్షం వ్యక్తం చేశారు.

## శిథిలావస్థలో టీడబ్ల్యూపీఎస్ పాఠశాల భవనం

**--నూతన భవనాలు నిర్మించాలని సర్పంచ్ డిమాండ్**





**నేరడిగొండ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మండలంలోని టీచర్ల గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల (టీడబ్ల్యూపీఎస్) భవనం శిథిలావస్థకు చేరిందని గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 45 నుంచి 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పూర్తిగా కాలం చెల్లిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనల మధ్య విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రెండేళ్ల క్రితం పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ గోడలకు పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పాత, ప్రమాదకర భవనాన్ని తొలగించి దాని స్థానంలో నూతన టీడబ్ల్యూపీఎస్ పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి కూడా నూతన భవనం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం

**సాత్నాల మండలంలో సేవా సంకల్ప అభియాన్ ఉత్సాహాలు..**



**ఆదిలాబాద్ టౌన్ , సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి )**ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహించే 'సేవా సంకల్ప అభియాన్' సంబరాలలో భాగంగా సాత్నాల మండలంలోని రామాయి మరియు జామిని గ్రామాల్లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను బిజెపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమాజంలో చిన్నారుల ఆరోగ్యం, విద్య మరియు గర్భిణుల సంక్షేమం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ సోనీ, సాత్నాల మండల బిజెపి ఇంచార్జి పోతారాజ్ రమేష్, సర్పంచ్ కుంచల మహేందర్, నాయకులు రాథోడ్ దినేష్, రామకృష్ణ, సురేష్, మీరాబాయి, రేణుక బాయిలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశభక్తి చైతన్యానికి ప్రతీక 'వందేమాతరం

**--పాల్గొన్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం కార్యదర్శి బలరాం జాదవ్**





**నేరడిగొండ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య వక్తగా హాజరై, విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ, "మాతృభూమికి వందనం" అనే భావనతో రూపొందిన వందేమాతరం గీతం స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశ ప్రజలలో దేశభక్తిని, జాతీయ చైతన్యాన్ని రగిలించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. భారతీయులలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపి, దేశ విముక్తి కోసం పోరాడేలా ప్రజలను ఏకం చేసిందని కొనియాడారు. నేటి విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి, జాతీయ సమైక్యత, సేవా భావాలను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం





**న్యూ వెల్మల్‌లో 80 శాతం సర్వే పూర్తి.. మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).భూముల రీ సర్వే ద్వారా ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.శు క్రవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియపై గ్రామస్తులు, రైతులతో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా రీ సర్వే పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియతో భూముల హద్దులు, హక్కుల కు సంబంధించి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. న్యూ వెల్మల్ గ్రామంలో ఇప్పటికే 80 శాతం రీ సర్వే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని సూచించారు. రీసర్వేకు రైతులు అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే పూర్త య్యే వరకు అధికారులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ చర్యలు చేపట్టిన కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ సంతోష్, సర్పంచ్ సాగర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలి





## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).**పదవ తరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులంతా ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికలతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా అధికారులతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం అన్ని వేళల్లో నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ పూర్తి సంఖ్యలో ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న భోజనం, విద్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ, వారికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, అన్ని వసతులు కల్పిస్తున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల్లో సిలబస్ ఎంతవరకు పూర్తయిందో అడిగారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయించి, ప్రణాళిక ప్రకారం చదివి, బోర్డు పరీక్షల్లో సత్తా చాటాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. సబ్జెక్టుల్లో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. బోర్డుపై విద్యార్థులతో గణిత సమస్యలను సాధింపజేశారు. లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, వారికి పెన్నులను బహుమతులుగా ఇచ్చి వారిలో ఉత్సాహం నింపారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ సంతోష్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**రోగుల పరామర్శ, వైద్యులకు ఆదేశాలు**



**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల ప్రభుత్వ ఆస్పత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు, మందుల లభ్యతతో పాటు వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటున్నారా అనే విషయంపై వివరాలు అడిగితెలుసుకున్నారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే స్వయంగా పారామర్శించారు వారికి అందుతున్న వైద్యం, వైద్య సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాల్లో పరిశుభ్రత, శానిటైజేషన్ సక్రమంగా ఉండేల చర్యలుతీసుకో వాలన్నారు రోగులకు అత్యవసర సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, నర్సులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ వైద్య సిబ్బందికి సూచించారు.

## ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు, మందుల లభ్యతతో పాటు వైద్యులు, నర్సులు అందు బాటులో ఉంటున్నారా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి, వారికి అందుతు న్న వైద్యం, వైద్య సదుపా యాలు, ఎదురవుతున్న ఇ బ్బందులపై ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాల్లో పరిశు భ్రత, శానిటైజేషన్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. రోగులకు అత్యవసర సమ యాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, నర్సులు 24 గంటలు అం దుబాటులో ఉండేలా చూ డాలని, మెరుగైన వైద్య సే వలు అందించాలని ఎమ్మె ల్యే వైద్య సిబ్బందికి సూచిం చారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రారంభించిన బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ (ప్రతినిధి) సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ను ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల సమిష్టిగా ప్రారంభించారు గణనాధుని తుది రోజున నిమజ్జనం చేసే కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతం గా నిమజ్జనాలు జరుపుకోవాలని కోరారు

## రిమోట్‌తో పొలంలోని మోటార్ నియంత్రణ






మామడ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న రైతు -- సమయం, శ్రమ ఆదా పొన్కల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగంలోకి వేగంగా ప్రవేశిస్తోంది. గతంలో పొలానికి వెళ్లి మోటార్‌ను ఆన్ చేయాల్సిన పరిస్థితి ఉండగా, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరికరాలతో రైతులు ఇంటి వద్ద నుంచే, పొలానికి వెళ్లకుండానే మోటార్‌ను నియంత్రించుకునే సౌకర్యాన్ని వినియోగిస్తున్నారు. పొన్కల్ ప్రాంతానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ పొలంలోని విద్యుత్ మోటార్‌ను కిసాన్ రిమోట్ సహాయంతో దూరం నుంచే ఆన్, ఆఫ్ చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. చేతిలో ఉన్న రిమోట్‌లోని బటన్‌ను నొక్కడం ద్వారా మోటార్‌ను ఆన్ చేయడం, అవసరం పూర్తయిన తర్వాత ఆఫ్ చేయడం చేస్తున్నారు.దీంతో పొలానికి ప్రతిసారీ వెళ్లాల్సిన అవసరం లేకుండా పోవడంతో రైతులకు సమయం, శ్రమ ఆదా అవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో, దూరంగా ఉన్న వ్యవసాయ భూముల్లో మోటార్‌ను ఆపరేట్ చేయాల్సిన పరిస్థితుల్లో ఇటువంటి సాంకేతిక పరికరాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి. వ్యవసాయ పనుల్లో సాంకేతికతను అందిపుచ్చుకోవడం వల్ల రైతులపై శారీరక శ్రమ తగ్గడంతో పాటు, మోటార్ నిర్వహణ లోనూ సౌలభ్యం కలుగుతోందని రైతులు చెబుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో స్మార్ట్ టెక్నాలజీ వినియోగం పెరుగుతుండటం రైతులకు కొత్త అవకాశాలను అందిస్తోంది రైతుల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సాంకేతిక పరికరాలు మరింత అందుబాటులోకి వస్తే వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయాన్ని సులభతరం చేసుకుంటున్న ఈ రైతు విధానం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

## నిర్మల్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



ఖానాపూర్ సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి )నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ గణేష్ విగ్రహానికి చివరి రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిబ్బంది కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా భైంసా ఏ ఎస్ పిసాయి కిరణ్, నిర్మల్ డీస్పీపి శ్రీనివాస్, 14 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా వ్యవసాయ సంబంధిత అంశాలపై అధికారుల సమీక్షా సమావేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ). నిర్మల్ జిల్లాలోని వ్యవసాయ సంబంధిత అంశాలపై జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు అందుతున్న సేవలు, విత్తనాల లభ్యత, వ్యవసాయ పథకాల అమలు, పంటల సాగు పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. రాబోయే యాసంగి సీజన్ సాగు ప్రణాళికలో భాగంగా ఎల్ నినో ప్రభావం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, సాయిల్ హెల్త్, 2026–27 ఆత్మ కార్యాచరణ ప్రణాళిక, డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ, వివిధ వ్యవసాయ పథకాల అమలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సమావేశంలో భాగంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, సకాలంలో అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను అర్హులైన రైతులందరికీ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. డిజిటల్ క్రాప్ సర్వే, రైతు డేటా సవరణ, పంటల నమోదు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సరైన సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, వ్యవసాయ శాస్త్రవేత్త రాహుల్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి



సారంగాపూర్ , సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి: భారతీయ జనతా పార్టీ యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్. రాంచందర్ రావు, నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాథోడ్ రితేష్ ఆదేశాల మేరకు, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించిన జిల్లా కమిటీలో కృష్ణారెడ్డికి ఉపాధ్యక్ష పదవి దక్కింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిర్వహణ నిర్లక్ష్యం తోనే రిమ్స్ లో చిన్నారుల మృతి

**ఆదిలాబాద్ ఎం.పీ జీ నగేష్**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ నిర్లక్ష్యంతోనే ఆదిలాబాద్ రిమ్స్‌లో అభం శుభం తెలియని చిన్నారులు మృతి చెందారని ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగే ష్ అన్నారు. శుక్రవారం రిమ్స్ పిల్లల వార్డు నీ పరిశీ లించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రిమ్స్‌లో గ తంలో ఉన్నా ప్రభుత్వం కా నీ ఇప్పుడున్న ప్రభుత్వం కానీ వెనక బడిన ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించినరిమ్స్ పై నిర్లక్ష్యమే కారణమని అ న్నారు. కేంద్ర ప్రభుత్వం సూ పర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించిన నిర్వహణ చేయ వలసిన రాష్ట్ర ప్రభుత్వం గా లికి వదిలేసిందని అన్నారు. ఆసుపత్రిలో సరైన సిబ్బంది లేక పోవడం సూపరింటెండెంట్ లేదు, ఆర్.ఓ లేరు, అటెండ ర్ నుంచి డైరెక్టర్ వరకు ఒకే ఒక్కరూగా వ్యవహరి స్తు న్నారని అన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘటన విచారణ అధికారి ఐటిడిఏ పీవో యువరాజ్ సార్మాట్ అడిగి వివరణ తెలుసుకున్నారు. వారితో బీజేపీ రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ తాటిపల్లి గంగా ధర్ రావు మాజీ రైల్వే బోర్డు మేంబర్ జి వి రమణ,మాజీ జడ్పీటీసీ నారాయణ, నా యకులు కనపర్తి చంద్ర కాం త్ జాదవ్ రమేష్ సదా నం ద్, రాజేశ్వర్, బోరే రవీంద ర్, అరుణ్, చట్ల సుఖదేవ్, భూమయ్య తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిందే గంగా ప్రసాద్

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా గంగాప్రసాద్




నిర్మల్ , సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిందే గంగా ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గంగాప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర, జిల్లా నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ కమిటీతో పాటు నాయకుల సూచనలు, సలహాలను పాటిస్తూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు పెండింగ్ బకాయిల విడుదల కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్‌రెడ్డిలకు గంగాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## యూపీఐ చెల్లింపులపై చార్జీలు సరికాదు

కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయన్ని వెంటనే వెన్నికి తీసుకోవాలి

ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) యూపీఐ చెల్లింపులపై చార్జీలు విధించడం సరైంది కాదని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ డిమాండ్ చేసారు శుక్రవారం మాట్లాడుతూ. 2016లో నోట్ల రద్దు సమయంలో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా పేరుతో నగదు రహిత లావాదేవీల ను ప్రోత్సహించిదన్నారు. ప్రజలు రోజువారి అవసరాలకు సౌలభ్యం కోసం యూపీఐ చెల్లింపులను వినియోగిస్తున్నారని తెలిపారు. కానీ ఇప్పుడు యూపీఐ ద్వారా ఒక వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే చెల్లింపులు 2 వేలు దాటితే 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) పేరుతో రూపాయలు 75 వేలు దాటితే గరిష్టంగా రూపాయిలు. 300 వరకు రుసుమును అక్టోబర్ 15 తర్వాత వసూలు చేయలని నిర్ణయించడం సరికాదన్నారు. దీనివల్ల ప్రజలపై అదనపు వారం పడుతుందని చిన్న వ్యాపారులు స్వయం ఉపాధి పొందే వారికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ చార్జీల వల్ల ఒక సంవత్సరం లోనే సుమారు 15 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని. కాబట్టి కేంద్రం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

## కొట్ల(బి) మ్యాక్స్ ప్రెసిడెంట్‌గా వంగ వెంకట్‌రెడ్డి

రైతులకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తా నూతన అధ్యక్షుడు



సారంగాపూర్, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:మండలంలోని కొట్ల (బి) గ్రామంలో రైతులు ఏర్పాటు చేసుకున్న రైతుల సహకార సంఘం (మ్యాక్స్) నూతన పాలకవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మ్యాక్స్ సభ్యులు నూతన అధ్యక్షుడిగా వంగ వెంకట్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా సాధు రామ్‌రెడ్డి, సెక్రటరీగా అట్ల శ్రీకాంత్‌రెడ్డి, ట్రెజరర్‌గా పాతయిరా సత్యపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. బోర్డు డైరెక్టర్లుగా లక్మడి రాజమోహన్‌రెడ్డి, అట్ల సత్యపాల్‌రెడ్డి, సోమిరెడ్డి నారాయణరెడ్డి, గన్ను సాయంద ర్‌రెడ్డి, వంగ రాంరెడ్డిలను ఎన్నుకున్నారు.నూతన పాలకవర్గాన్ని మ్యాక్స్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా మ్యాక్స్ సంస్థను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపణలో పాల్గొన్న ఎంపీ గోడం నగేష్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ శుక్ర వారం అదిలాబాద్ లోని శ్రీ సర స్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నమామి భారతం అనే కార్యక్రమంలో వందేమాతరం గేయాన్ని 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా జరిగిన సామూహిక వందేమాతరం గీతాలపన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భం ఎంపీ మాట్లాడుతూ దేశ స్వతంత్ర కాలంలో ఇరిటి సరళతో పోరా డదానికి వివిధ కార్యక్రమాల్లో భాగంగా వందేమాతరం కూడా ఒక భాగమని, దాని ద్వారా ప్రజలను ఐక్యం చేసి తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరి గిందని అన్నారు. ఇది దేశ సంస్కృతిలో భాగంగా ఒక మహోన్నతమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, రాష్ట్ర నాయకు రాలు చిట్యాల సుహాసిని రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, సీనియర్ నాయకు లు జీవి రమణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుమన్ జాదవ్, సదానందం, అరుణ్, రాజేశ్వర్, కన పర్తి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ ఆర్గనైజర్స్ ఇన్‌చార్జ్ గా బెజ్జంకి అనిల్ కుమార్ కు ఘన సన్మానం



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా డీసీసీ ఆర్గనైజర్స్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన బెజ్జంకి అనిల్ కుమార్‌ని మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న బెజ్జంకి అనిల్ కుమార్ ని ఆయన పాత మిత్రుడైన మల్లె పూల సత్యనారాయణ స న్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు.పార్టీ అభివృ ద్ధికి మరింత కష్టపడి పని చేయాలని, ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పన్నాల శేమేందర్ రెడ్డి, ఆదిలాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు నగేష్, గుంజాల భాస్కర్ రెడ్డి, అంకత్ రవి, శంషోద్దీన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ లో భూములు కోల్పోయే రైతు లకు తగిన న్యాయం చేయాలి

అధిక ధర వచ్చేలా చూడాలి

ఆత్మకమిటీ చైర్మన్ సంతోష్ రావు



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) ఇండస్ట్రియల్ కారిడార్ లో భూములు కోల్పోతున్న రైతులకు తగిన విధంగా న్యాయం చేయాలని ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు కోరారు. శుక్రవారం భోరజ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. భూనిర్వా సితులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు కేటా యించాలని కోరారు. ఇదే విషయమై ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు విజ్ఞప్తి చేయడమే కాకుం డా జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. రైతుల భూములకు అధిక మొత్తంలో ధర లభించే లా చూడాలని కోరారు. భూ నిర్వాసిత కుటుంబాలలోని అర్హులకు ఇండిస్ట్రియల్ కారిడార్‌లో తగిన ఉద్యోగాలి వ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భోరజ్ మండల నా యకులు బత్తుల శ్రీనివాస్ , శాంతన్ రావు, సర్పంచ్ వా మన్ , ప్రభాకర్ , అశోక్, ని ఖిలేష్, నారాయణ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని లడ్డు దక్కించుకున్న ముస్లిం యువకుడు



సోనాల, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ):గణేష్ నిమజ్జనంలో మతసామరస్యం వెల్లి విరిసింది రూ. 22, 500 లకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్న షేక్ సద్దాం. సోనాల మండల కేంద్రం మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. వినాయక చవితి వేడుక కులమతాలకు అతీతంగా అందరూ కలిసి నిర్వహించుకునే ఈ ఉత్సవాల్లో ఒక అరుదైన సంఘటన చోటుచేసుకుంది. గణేశ్ నిమజ్జనంలో భాగంగా నిర్వహించిన వేలంలో ఓ ముస్లిం యువకుడు స్వామివారి ప్రసాదమైన గణపతి లడ్డూను భారీ ధరకు దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. సోనాల లోని వివేకానంద గణేష్ మండలి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నిమజ్జనానికి ముందు నిర్వాహకులు సాంప్రదాయబద్ధంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో స్థానికులతో పాటు పలువురు వ్యాపారవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే, అందరినీ ఆశ్చర్యపరుస్తూ షేక్ సద్దాం అనే ముస్లిం యువకుడు వేలంలో పాల్గొని పోటీపడ్డారు. చివరికి రూ. 22,500 చెల్లించి లడ్డూను సొంతం చేసుకున్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కుంటాల జలపాతానికి విద్యార్థుల విహారయాత్ర

**తెలంగాణ దర్శిని'లో భాగంగా యువ పర్యాటక క్లబ్‌ల విద్యార్థులకు అవగాహన**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యాటక దినోత్స వం--2026ను పురస్కరిం చుకొని 'తెలంగాణ దర్శిని' కార్యక్రమంలో భాగంగా ని ర్వహించిన 'యువ పర్యాట క క్లబ్'ల విద్యార్థుల కుంటా ల జలపాతం విహారయాత్ర ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదుట జెండా ఊపి ప్రారంభించారు. పాఠ శాలలు, కళాశాలలకు చెంది న విద్యార్థుల్లో తెలంగాణలో ని పర్యాటక ప్రాంతాలు, చా రిత్రక ప్రదేశాలు, ప్రకృతి వన రులపై అవగాహన పెంపొం దించడంతో పాటు రాష్ట్రంలోని పర్యాటక విశిష్టతలను పరిచయం చేయాలనే ఉద్దే శంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా యువ పర్యాటక క్లబ్ లకు చెందిన విద్యార్థులు కుంటాల జలపాతాన్ని సందర్శించి అక్కడి ప్రకృతి అదాలు, పర్యావరణ పరిరక్ష ణ, పర్యాటక ప్రాధాన్యత త దితర అంశాలను తెలుసు కోనున్నారు.విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను సంద ర్శించే సమయంలో పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాల ని, ప్లాస్టిక్ వినియోగాన్ని త గ్గించాలని, ప్రకృతి సంపద ను కాపాడే బాధ్యత ప్రతి ఒ క్కరిపై ఉందనే విషయాన్ని గుర్తించాలని అధికారులు సూచించారు. యువతలో పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్ పట్టణం గణేష్ ని మజ్జన శోభాయాత్ర కు విశిష్ట స్థానం



ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుంచే హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్ పట్టణంలో జరిగే గణేష్ నిమజ్జన శోభాయాత్రకు విశి ష్టమైన స్థానం ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడటంలో హిందూ పండు గల పాత్ర కీలకమని, ప్రపంచం మొత్తం భారతదేశ సం స్కృతి, సంప్రదాయాల వై పు ఆసక్తిగా చూస్తోందని ఆయన అన్నారు. వినాయక చవితి నవరాత్రుల ముగింపు సందర్భంగా పట్టణంలో జరుగుతున్న నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తిశ్రద్ధలతో శోభాయా త్రను విజయవంతం చేసుకోవాలని, భక్తులకు సూచించారు. పల్లెల నుంచి వేలాది మంది భక్తులు ఈ క న్నుల పండుగను తిలకిం చేందుకు పట్టణానికి తరలి వస్తారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. అర్ధరాత్రి వేళల్లో భక్తు లు, ప్రజల సౌకర్యార్థం హోటళ్లు, మంచినీటి దుకాణాలు తెరిచి ఉంచేలా అనుమ తించాలని, నిరంతరం శ్రమిస్తున్న పోలీసు సిబ్బంది భక్తులతో ఘర్షణ వాతావరణం లేకుండా సమన్వయంతో వ్యవహరించేలా ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తాను కూడా రాత్రంతా విధుల్లో భాగస్వామ్యమై ప్రజలతో ఉం టానని ఎమ్మెల్యే ప్రకటించా రు.పోలీసులు కల్పించే స్వే చ్ఛను ఎవరూ దుర్వినియో గం చేయవద్దని, చట్టాన్ని గౌరవిస్తూ ఉదయం వరకు నిమజ్జన కార్యక్రమాలను స జావుగా పూర్తి చేయాలని ప్రజలను, మండళ్ల నిర్వాహ కులను ఆయన కోరారు.

# అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం






## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** వాడిని సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు అభినం దనీయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.సేవా సంకల్పం అభియాన్ లో భాగంగా సేవ అంగన్ మిలన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మ దినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా కార్య క్రమాల్లో భాగంగా కైలాస్ నగర్ లో అంగన్ వాడీ సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ పాల్గొని అంగన్‌వాడీ టీ చర్లు, ఆయాలను సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషణ, సంక్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తు న్న సేవలు అభినందనీయ మన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగ న్‌వాడీ సిబ్బందిని సన్మానించడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. అంగన్ వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చే స్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. అవసరమైతే రాష్ట్రస్థాయి అధి కారులతో పాటు అసెంబ్లీ దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచ ర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. బీజెపి మహి ళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుమన్,నవిత, అనిత, కావేరి, చంద్రకళ, బీజెపి నా యకులు ఆదినాథ్, రాకేష్, పవన్, హనుమాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకేందుకు వచ్చిన మహిళకు పోలీసుల కౌన్సెలింగ్




బాసర, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) కుటుంబ కలహాలతో గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు బాసరకు వచ్చిన ఓ మహిళను ఘాట్ సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు ఆమెను బాసర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లక్ష్మీనాయక్ తండాకు చెందిన జాత్రోత్ జ్యోతి (29)గా ఆమెను గుర్తించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ దీపక్ ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం జ్యోతిని ఆమె తండ్రి సంపత్‌కు అప్పగించారు. విధుల్లో చాకచక్యంగా వ్యవహరించి మహిళను కాపాడిన పోలీసు సిబ్బందిని జిల్లా ఏఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి) రిమ్స్‌లో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు, నూతన ప్రతిపాదనలు, మౌలిక వసతుల కల్పనపై ఆయన శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలో చేపట్టాల్సిన అత్యవసర రిపేర్లు, తలుపులు, కిటికీలు, టాయిలెట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు, జనరేటర్లు, లిఫ్ట్, రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులన్నీ ఎలాంటి జాప్యం లేకుండా అత్యవసర ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన రూ.11.10 కోట్ల అత్యవసర నిధులతో విద్యుద్దీకరణ, రోడ్లు, భవన సముదాయాలు, మౌలిక వసతులు, శానిటేషన్ పనులకు సంబంధించిన మరమ్మతు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, చేపట్టిన ప్రతి పనిలోనూ ఖచ్చితంగా వారంటీ, ఏఎంసీ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను కేవలం 15 రోజుల్లో పూర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, టెండర్ల విషయంలో జాప్యం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. అవుట్ పేషెంట్, ప్రెగ్నెంట్ బ్లాక్ మధ్య రోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పనుల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పక్షపాత ధోరణులు ఉండకూడదని, ప్రతి పనిలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు అధ్యాపకుడు ఎ. కపిల్‌కు విశిష్ట సాహిత్య పురస్కారాలు




ఉట్నూర్, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి) ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు, యువ కవి ఎ. కపిల్ ను వరుస సాహిత్య పురస్కారాలు వరించాయి. ఇటీవల వివిధ సాహితీ సంస్థలు నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయి కవితల పోటీల్లో ఆయన విశేష ప్రతిభ కనబరిచి నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని రాసిన కవితకు గాను 'ప్రథమ విజేత'గా నిలిచి 'గుర్రం జాషువా సేవా సౌరభం' బిరుదును దక్కించుకున్నారు. అలాగే డాక్టర్ బోయి భీమన్న జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో చక్కని కవితా శిల్పంతో అలరించినందుకు 'డాక్టర్ బోయి భీమన్న చైతన్య దీప్తి' బిరుదుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. దీంతో పాటు, మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు జయంతిని పురస్కరించుకుని ఆర్గనైజేషన్ ఆఫ్ గ్లోబల్లీ యునైటెడ్ టీచర్స్ (ఓ'జియుటి) సాహితీ విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచినందుకుగాను ఎ. కపిల్‌కు ప్రత్యేక ప్రశంసా పత్రం లభించింది. ఓ'జియుటి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వి. రాఘవరావు, రాష్ట్ర కార్యదర్శి కె. శంకర్ రావు, మహిళా విభాగం బాధ్యులు పి. వి. ఎం. నాగ జ్యోతి, గంపల బి. వి. గంగాభవాని ఆయన విలువైన సాహితీ సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. కళాశాల తెలుగు ఉపన్యాసకుడు ఎ. కపిల్‌కు ఇటువంటి ప్రతిష్ఠాత్మక సాహిత్య బిరుదులు, ప్రశంసా పత్రాలు లభించడం కళాశాలకే ఎంతో గర్వ కారణమని ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ కొనియాడారు. బోధనతో పాటు సాహితీ రంగంలో నిరంతరం శ్రమిస్తూ ఉత్తమ పురస్కారాలు అందుకుంటున్న ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. తెలుగు విభాగాధిపతి ఎస్. కె. ముజీబ్ మాట్లాడుతూ కపిల్ నిరంతర సాహిత్య పిపాస, సామాజిక స్పృహతో కూడిన రచనలు ఎందరికో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. తమ విభాగం అధ్యాపకుడికి ఇటువంటి విశిష్ట పురస్కారాలు దక్కడం తమ శాఖకే కాక కళాశాలకు ఎంతో గౌరవాన్ని తెచ్చి పెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సాయి ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు, సాహితీ మిత్రులు పాల్గొని ఎ. కపిల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రిమ్స్ అగ్ని ప్రమాద ఘటన లో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు





మూలగూడ గ్రామంలో చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి) గత సోమవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మూలగూడ గ్రామానికి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుక్రవారం పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం మూలగూడ గ్రామానికి చేరుకున్న ప్రాజెక్టు అధికారి, చిన్నారి తల్లిదండ్రులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి మృతి పట్ల ప్రాజెక్టు అధికారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారి మృతి చెందడంతో బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం తరపున మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ప్రాజెక్టు అధికారి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రభుత్వం తరపున అందుతున్న ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబ పరిస్థితిని అధికారులు సైతం పరిశీలించి, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత అధికారులకు సూచించారు. కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని నిబంధనల ప్రకారం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, ఏఈ (హౌసింగ్) తదితర అధికారులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో ఐదుగురు చిన్నారుల మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**రిమ్స్ కాంట్రాక్ట్, కార్మికుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలి**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** రిమ్స్ లో ఐదుగురు చిన్నారుల మృతి ఘటన పై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, రిమ్స్ కాం ట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదిలా బాద్ జిల్లా రిమ్స్ ఆ సుపత్రి ని సందర్శించేందుకు వచ్చి న ఖానాపూర్ నియోజ కవ ర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్‌ను ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ కలిసి రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసు కున్న ఐదుగురు చిన్నారుల మృతి ఘటనతో పాటురి మ్స్‌లో పనిచేస్తున్న కాంట్రా క్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల స మస్యలపై వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా సిర్ర దేవేందర్ మాట్లాడు తూ, 21 న రాత్రి రిమ్స్ ఆసుపత్రి ఎస్ ఎన్ సియు వార్డులో జరిగిన అగ్ని ప్ర మాద ఘటనలో ఐదుగురు చిన్నారులు మృతి చెందడం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ ఘటనపై ప్రభు త్వం ఇప్పటికే విచారణకు ఆదేశించిన నేపథ్యంలో, స మగ్రంగా విచారణ జరిపి ఘ టనకు దారితీసిన కారణాల ను వెలికితీయాలని కోరా రు. చిన్నారుల మృతికి కార ణమైన నిర్లక్ష్యం, నిర్వహణ లోపాలు తదితర అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరి పి, బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, రిమ్స్ డైరెక్టర్‌పై వచ్చిన ఫిర్యాదులను కూడా సమగ్రంగా పరిశీలించి తగిన చ ర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను సిర్ర దేవేందర్ కోరారు. రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తు న్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మి కుల సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణ కన్స్ట్రక్షన్స్ కాం ట్రాక్ట్ ఏజెన్సీని తొలగించి దాదాపు 15 నెలలు గడుస్తు న్నప్పటికీ ఇప్పటివరకు కొత్త టెండర్ ప్రక్రియ పూర్తి కాలేద ని, దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలకు వెంటనే టెండ ర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, రిమ్స్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కా ర్మికులకు సమాన పనికి స మాన వేతనం అమలు చేసే విధంగా సంబంధిత ప్రభు త్వ ఉత్తర్వులు తీసుకురా వాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు నెలకు కనీసం రూ. 26,000 వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రిమ్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సో ర్సింగ్ కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని వారి ఉద్యోగ భద్రత కు భరోసా కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల ను పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి తక్షణ చర్యలు చేప ట్టాలని అన్నారు. రిమ్స్‌లో వైద్య సేవలు, వైద్యుల అం దుబాటు, రోగులకు అందుతున్న చికిత్స, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థ, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషా దకర ఘటనలు పునరావృ తం కాకుండా శాశ్వత ప్రాతి పదికన భద్రతా చర్యలు చే పట్టాలని అన్నారు. ఘటన పై తెలంగాణ మానవ హ క్కుల కమిషన్ కూడా నివేదిక కోరినట్లు తాజా సమాచారం వెల్లడిస్తోంది. మృతి చెందిన ఐదుగురు చిన్నారుల కుటుంబాలకు ఒక్కొక్కరి కి రూ.50 లక్షల చొప్పున ప్ర భుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిర్ర దే వేందర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు తక్ష ణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని కోరారు. రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు, చికిత్స కోసం వచ్చే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కార్యదర్శి సిర్ర దేవేందర్ కోరారు.

# రిమ్స్ ఘటనలో బాధిత చిన్నారులందరికీ మెరుగైన వైద్యం

**ఐదుగురు మృతి చెందిన కు టుంబాలకు రూ.5 లక్షల చొ ప్పున పరిహారం**

**12 మంది చిన్నారులు డిశ్చార్జ్**

**ఎనిమిది మంది హైదరాబా ద్‌లో, ఇద్దరు రిమ్స్‌లో చికి త్స**

**నవజాత శిశువుల సంరక్షణ కు 34 పడకల ఎంఎన్‌సీ యూ ఏర్పాటు**

**బాధిత కుటుంబాలకు ప్ర భుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటాయి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలోని ప్రత్యేక నవజాత శి శు సంరక్షణ విభాగం (ఎస్ ఎన్ సీ యూ)లో చోటుచేసు కున్న ఘటనలో బాధితులై న చిన్నారులందరికీ మెరు గైన వైద్య చికిత్స అందిస్తు న్నామని, వారి ఆరోగ్య పరి స్థితిని జిల్లా యంత్రాంగం ని రంతరం పర్యవేక్షిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. బాధిత కుటుంబాల కు ప్రభుత్వం, జిల్లాయంత్రా ంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని, అవసరమైన వైద్య సేవలు, సహాయక చ ర్యలు అందేలా చర్యలు చే పడుతున్నామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రిమ్స్ ఎస్ ఎన్ సీయూలో జరిగిన ఘటన లో దురదృష్టవశాత్తు ఐదు గురు చిన్నారులు మృతి చెందినట్లు కలెక్టర్ తెలిపా రు. మృతి చెందిన చిన్నారు ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించిందని పే ర్కొన్నారు. బాధిత కుటుం బాలకు అవసరమైన సహా య సహకారాలు అందించేం దుకు జిల్లా యంత్రాంగం చ ర్యలు చేపడుతోందన్నారు. చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన 12 మంది చి న్నారులను ఆసుపత్రి నుం చి డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. డిశ్చార్జ్ అ యిన చిన్నారుల ఆరోగ్య ప రిస్థితిని వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం ల సమన్వయంతో నిరం తరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన ఫా లో-అప్ వైద్య సేవలు అందే లా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల్లో ఏడుగురు మ హారాష్ట్రకు చెందినవారని కలెక్టర్ పేర్కొన్నారు. వారి వివరాలను నాందేడ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారు లకు అందించి, అక్కడి అ ధికారులతో సమన్వయం చే సుకుంటూ నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ చేపడుతున్నా మని తెలిపారు. మిగిలిన ఐదుగురు చిన్నారులు ఆది లాబాద్ జిల్లాకు చెందినవా రని, వారికి స్థానిక వైద్యాధి కారులు, వైద్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహి స్తూ, అవసరమైన వైద్య స లహాలు, సేవలు అందిస్తు న్నామని వివరించారు. ప్రస్తుతం ఎనిమిది మంది చిన్నారులు హైదరాబాద్ లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. వారి ఆ రోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్ష ణలో అవసరమైన చికిత్స అందుతున్నట్లు పేర్కొన్నా రు. మరో ఇద్దరు చిన్నారు లు ఆదిలాబాద్ రిమ్స్ ఆసు పత్రిలోనే చికిత్స పొందుతు న్నారని వెల్లడించారు. చికి త్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సంబంధి త వైద్య బృందాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నా యని తెలిపారు. రిమ్స్ ఆ సుపత్రిలో నవజాత శిశువు లకు అందించే వైద్య సేవల ను మరింత బలోపేతం చేసే దిశగా 34 పడకల సామ ర్థ్యంతో ఎంఎన్‌సీయూ వి భాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నవజాత శిశువులకు అవసరమైన ప్ర త్యేక వైద్య సంరక్షణను అం దించేందుకు ఈ విభాగాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొ న్నారు. ఎంఎన్‌సీయూ వి భాగంలో ఆక్సిజన్ సదు పా యంతో 11 పడకలు, ఆక్సి జన్ సదుపాయం లేని ఏడు పడకలు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. అదే విధంగా స్టెప్-డౌన్ యూనిట్ లో ఆక్సిజన్ సదుపాయం తో 12 పడకలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్ర స్తుతం రిమ్స్‌లో మొత్తం 30 పడకలతో నవజాత శిశు సంరక్షణ సేవలు అందుతు న్నాయని, త్వరలో అదనం గా మరో నాలుగు పడకల ను అందుబాటులోకి తీసు కువచ్చి మొత్తం సామర్థ్యా న్ని 34 పడకలకు పెంచుతా మని కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. బాధిత చిన్నారుల కు టుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయి లో అండగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నవ జాత శిశువులకు మెరుగైన ఉచిత వైద్య సహాయం అం దించేందుకు అవసరమైన చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంత రం పర్యవేక్షిస్తూ, వైద్య సేవ ల్లో ఎలాంటి ఇబ్బందులు త లెత్తకుండా సంబంధిత శాఖ ల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూ చించారు. బాధిత కుటుం బాలకు అవసరమైన సహా య సహకారాలు అందించ డంతో పాటు, నవజాత శిశు వుల సంరక్షణ సేవలను మ రింత పటిష్ఠం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నా యని కలెక్టర్ పేర్కొన్నారు.

# బాయ్ బాయ్ గణేశా....







**ఘనంగా గణేష్ నిమజ్జన శో భాయాత్ర**

**ప్రశాంత వాతావరణంలో ఉ త్సవాలు నిర్వహించాలి**

**ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని పట్టణాలలో శుక్రవా రం గణేష్ నిమజ్జనం ప్రశాం త వాతావరణంలో కొనసా గింది. బాయ్ బాయ్ గణేశా అంటూ వీడ్కోలు పలికారు. భక్తిశ్రద్ధలతో శోభాయ మా నంగా శోభాయాత్రలు నిర్వ హించి గణనాధులకు వీడ్కో లు పలికారు. గత తొమ్మిది రోజులు నవరాత్రులలో ఘ నంగా పూజించిన గణనాధు లను ఆనందోత్సాహాల మ ధ్య గంగమ్మ ఒడికి చేర్చారు. ఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ స మితి, ఎదులాపురం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన సార్వజనిక శోభా యాత్ర శు క్రవారం శ్రీ సరస్వ తి శిశు మందిర్, వినాయక్ చౌక్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది. పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పా యల్ శంకర్, మున్సిపల్ చై ర్పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎ స్పీ అఖిల్ మహాజన్, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి తది తరులు జ్యోతి ప్రజ్వలన చే సి శోభాయాత్రను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కా కుండా సమాజంలో ఐక్యత, భక్తిభావం, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాం స్కృతిక సంప్రదాయమన్నా రు. జిల్లాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్స వాలను నిమజ్జన కార్యక్ర మంతో అదే భక్తిభావంతో పూర్తి చేసుకోవాలని కోరా రు. శోభాయాత్రలో సంప్రదా య వాయిద్యాలకు ప్రాధా న్యం ఇవ్వాలని సూచించా రు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, వినాయక చ వితి ఉత్సవాలు మన సాం స్కృతిక వారసత్వానికి ప్రతీ కలని అన్నారు. సంప్రదా యాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బా ధ్యతగా పేర్కొన్నారు. నిమ జ్జన శోభాయాత్ర ప్రశాంతం గా, విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రజలు జిల్లా యంత్రాంగం, పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ, గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని శాఖల అధికారులు స మన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తె లిపారు. ఉత్సవ కమిటీ ని ర్వాహకులు సూచించిన రో డ్లు, విద్యుత్ తదితర సమ స్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ ద్వారా గత ఏడాది కంటే అధికంగా రూ. 37 లక్షలు, సీసీ కెమెరాల నిర్వహణకు రూ. 25 లక్షలు, రోడ్డు మరమ్మతులకు రూ. 5 లక్షలు కేటాయించినట్లు తె లిపారు. గణేష్ ఉత్సవాల ను డీజేలకు దూరంగా ప్ర శాంత వాతావరణంలో ని ర్వహించాలని సూచించా రు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందు కు పోలీస్ శాఖ తరఫున అ న్ని ముందస్తు చర్యలు చేప ట్టినట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు, నిబం ధనలు పాటిస్తూ పోలీస్ శా ఖకు సహకరించాలని కోరా రు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, ఇందూర్ విభాగ్ సహ విభాగ్ ప్రచార క్ మీసరి ప్రకాష్ ప్రధాన వక్త గా హాజరై దిశానిర్దేశం చేశా రు. అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ముఖ్య అతి థులు ప్రత్యేక పూజలు ని ర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హిం దూ ఉత్సవ సమితి సభ్యు లు లచ్చన్న, ప్రవీణ్, పట్టణ ప్రముఖులు, భక్తులు, అధి కారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గణేష్ నిమజ్జోత్సవాలు

**హిందూ ఉత్సవ సమితిఆధ్వర్యంలో అలరించిన విద్యార్థుల నృత్యాలు**

**ధనలక్ష్మి సురక్ష ఆధ్వర్యంలో పులిహోర వితరణ**

**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి )** వినాయక నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు అయిన శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఘనంగా శోభాయాత్ర ప్రారంభమైంది మొదట హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివేకానంద చౌక్లోవజారోహణ చేసి మొట్టమొదటి నెంబర్ వన్ గణపతి శ్రీరాంనగర్ కు చెందిన విఘ్నేశ్వరుని శోభాయాత్రను పట్టణ ప్రముఖులు ప్రారంభించారు ఈ ఈ సందర్భంగా పట్నంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సంస్కృతి కార్యక్రమలలో విద్యార్థుల విద్యార్థులచేనృత్యాలు స్థానిక తెలంగాణ చౌక్లో చేపట్టారు గణేష్ లను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ధనలక్ష్మి సెలక్షన్స్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని వితరణ చేశారు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరుని అందించారు కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అన్నాడు వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ కార్యదర్శి శెట్టి శ్యామోహన్రావు పడాల రాజశేఖర్ మహాజన్ జితేందర్ జోగురాజె శ్వర్ లక్ష్మణ్ రాజేశ్వర్ లక్ష్మీనారాయణ ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మల రమేష్ గుమ్మల ఆనంద్ తొడసం ఇందిరా మేష పోచవ్వ సింధుజ ప్రకాష్ గౌర్రె తిరుమల గంగాధర్ బొప్పారపు సత్యవతి విడిసి అధ్యక్షులు బిసి రాజన్న ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ రాథోడ్ రాము కస్తూరి మహేందర్ ఖానాపూర్ కటకం సత్యనారాయణ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ లతోపాటు గ్రామ పెద్దలు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ సభ్యులు పార్టీలకు అతీతంగా ప్రముఖ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు సంస్కృత కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా చింతామణి శ్రీనివాస కృష్ణ వ్యవహరించారు శుక్రవారం రాత్రి 8 గంటలకు ప్రారంభమైన గణేష్ విగ్రహాల శోభాయాత్ర ముఖ్య గణేష్లైన శ్రీ రామ్ నగర్ శివాజీ నగర్ అంబెడ్కర్ నగర్ పద్మావతి నగర్ శాంతినగర్ విద్యానగర్ సుభాష్ నగర్ అంబేద్కర్ నగర్ తో పాటు గణేష్ మండలి



సంప్రదాయ సిద్ధంగా ఊరేగింపులు ప్రారంభించగా తెల్లవారి శనివారం మధ్యాహ్నా వరకు గోదావరిలో నిమజ్జనం జరుగుతాయి ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా అధ్యక్ష కార్యదర్శులు యువజన సంఘాల సభ్యులు వివిధ రకాల నృత్యాలు విన్యాసాలు చేస్తూ

## అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప దోన్నతి పొందిన డా. జె. అ నితకు ఘన సన్మానం



**ఇచ్చోడ, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో అసోసియేట్ ప్రొఫె సర్‌గా పదోన్నతి పొందిన డా. జె. అనితను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫె స ర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్న తి పొందడం అనేది ఉద్యోగి ప్రతిభ, కృషి, సేవలకు ల భించే గుర్తింపుగా పేర్కొన్నా రు. పదోన్నతి ద్వారా ఉద్యో గ జీవితంలో ఉన్నత స్థాయి కి చేరుకోవడంతో పాటు మ రింత బాధ్యతను స్వీకరించే అవకాశం లభిస్తుందని అన్నారు. డా. జె. అనితకు అ సోసియేట్ ప్రొఫెసర్‌గా పదో న్నతి లభించడం పట్లఅభి నందన లు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆమె ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం డా. జె. అనితను ప్రిన్సి పల్ శ్రీనివాస్, డా. మధు, డా. మురళి, డా. సరిత, డా. తిరు పతి, దయాకర్, టి. నర్సయ్య, విజయకుమార్, ప్రభాత్ రావ్, సుభాష్, డా. రాధ, మాధురి తదితర అధ్యాపకులు, విద్యార్థులు శా లువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాలు అందజేసి అభి నందించి శు భాకాంక్షలు తె లిపారు.

## బావాపూర్‌లో బురదబాట.. మురుగునీటి మోత

**మూడేళ్లుగా రోడ్లు, డ్రైనేజీ కోసం ఎదురుచూపులు**

**చిన్నపాటి వర్షానికే వీధులు బురదమయం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం బావాపూర్ గ్రామంలో మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామస్థుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మూడేళ్లుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా గ్రామంలోని వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీంతో నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొంటున్నారు. మరోవైపు డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోతోంది. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని గ్రామస్థులు తెలిపారు. నిల్వ నీటితో సీజనల్ వ్యాధుల ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి శాశ్వత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని బావాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

## రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు ఢిల్లీ ఐఎస్ఐసి స్పైన్ సర్జరీ ఫెల్లోషిప్ సీటు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలకు చెందిన ఆర్థోపెడిక్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మామిడి శరత్ రావు కు భారత దేశంలోనే టాప్ 1లో ఉన్న ఇండియన్ స్పై నల్ ఇంజురీస్ సెంటర్ (ఐ ఎస్ ఐసి )లో స్పైన్ సర్జన్ ఇన్ ఫెలోషిప్ లో చోటుల భించి . 2025 లో నేషన ల్ బోర్డ్ ఆఫ్ మెడికల్ సైన్సె స్ నిర్వహించిన ఎఫ్ ఎన్ బీ( ఫెలోషిప్ ఇన్ నేషనల్ బోర్డ్ ) ప్రవేశ పరీక్షలో ఆయ న జాతీయస్థాయిలో 44వ ర్యాంకు సాధించారు. ఈ కో ర్సు రెండేళ్ల పాటు ఉంటుం దని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఢిల్లీ ఐ ఎస్ ఐసి లో సీటు సాధించడం ఆనం దంగా ఉందన్నారు. ఆయనకు తల్లిదండ్రులు ఆంజనేయులు వసంతలు, కుటుంబీకులు, స్నేహి తులు, రిమ్స్ వైద్యులు, అధికా రులు శు భాకాంక్షలు తెలిపారు.

## ఓబీసీ మెంబరని ఘనంగా సన్మానించిన రెడ్డి కా సంగం



**బాసర సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సుద్ద సాయిబాబా నీ నియమించిన బిజెపి ప్రజా ప్రతినిధులు బాసరలో రెడ్డిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం బాసర ప్రాంతానికి చెందిన నాయకులు సుద్ద సాయిబాబా నిర్మల్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా (జుఞవఏభఅజవ వీవఎవఎవతీ) నియమితులైన సందర్భంగా బాసరలో రెడ్డిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, బాధ్యులు శ్రీ సుద్ద సాయిబాబా ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... నిరంతరం ప్రజాసేవలో ముందుంటూ, సమాజ హితం కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న నాయకులు శ్రీ సుద్ద సాయిబాబా అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి నిర్మల్ జిల్లా స్థాయిలో ఈ కీలక బాధ్యతలను అప్పగించడం ఎంతో గర్వకారణమని, హర్షణీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సుద్ద సాయిబాబా ఈ పదవి ద్వారా మరింత విస్తృతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజలకు నిరంతరం అండగా నిలవాలని ఆకాంక్షించారు. తనపై ఎంతో అభిమానంతో ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆశీస్సులు, అభినందనలు అందించిన బాసర రెడ్డిక సంఘం ప్రతినిధులకు, సభ్యులకు శ్రీ సుద్ద సాయిబాబా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక సంఘం జల్లు పుట్టి గంగాధర్ కిషోర్ రాజేందర్ మరియు శ్రేయోభిలాషులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత ఆచరిస్తూ.. సంస్కృతిని పాటిస్తూ

**-ఆచారాలకు అద్దం పట్టేలా గణేష్ మండలి వద్ద వేడుకలు**

**-సాంప్రదాయాలకు సంకేతంగా నిలిచిన స్నేహ గణేష్ మండలి**

**-నిలిపిన నాటినుండి నిమజ్జనం వరకు పలు కార్యక్రమాల నిర్వహణ**

**-సాంస్కృతిక కార్యక్రమాలకు అడ్రస్ గా నిలిచిన స్నేహ గణేష్ మండలి**



**బోథ్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని స్నేహ గణేష్ మండలి నిర్వాహకులు నిలిపిన నాటి నుంచి నిమజ్జనం వరకు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పాటిస్తూ రోజుకో పలు కార్యక్రమాలతో తమ భక్తిని చాటుకున్నారు. గణేష్ మండలి నిర్వాహకుల తెలిపిన వివరాల ప్రకారం ఆధ్యాత్మికత ఒకవైపు ఆచారాలు అద్దం పట్టేలా మరొకవైపుగా భక్తి భజనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిలిచిన నాటినుండి నిత్యం కొల్చినట్లుగా పేర్కొన్నారు. మహిళలు, అలాగే పిల్లలకు పలు ఆటల పోటీలు, నిర్వహణతో పాటుగా గణేశుడి విశిష్టతను భావి తరాలకు తెలియజెప్పేలా వినూత్న కార్యక్రమాలతో కొనసాగించి నట్లుగా తెలిపారు. ఆధ్యాత్మికతకు ఆటల పోటీలను సైతం జోడించి నిజమైన పండుగ వాతావరణన్ని కల్పించి, సంబురంగా, ప్రతి ఒక్కరూ పాల్గొనేలా ప్రోత్సహించినట్లుగా తెలిపారు. అంతేకాకుండా ఆహ్లాద ఆనందకరమైన అనుభూతులు పొంద డంతో పాటుగా భక్తిగా కొలుస్తూ ఆధ్యాత్మిక అనుభూతిని ఆస్వాది ంచేలా భాగస్వామ్యం చేయడం కోసమే పలు కార్యక్రమాలతో భక్తిగా నిర్వహించినట్లుగా మండలి వారు పేర్కొన్నారు.

## ధర్మాజీపేట్ గణేష్ నిమజ్జ నంలో అపశృతి

**నీట మునిగి ఒకరు మృతి**



**కడెం సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం మండలం ధర్మాజీపేట్ పంచాయతీ ప రిధిలోని కుర్రగూడ గ్రామం లో గణేష్ నిమజ్జనంలో అప శృతి చోటు చేసుకుంది. ని మజ్జన సమయంలో ఒకరు నీట మునిగి మృతి చెందా రు. గ్రామస్తుల కథనం ప్రకా రం వివరాలు ఇలా ఉన్నా యి. గణేష్ నిమజ్జనోత్సవం లో భాగంగా గురువారం రా త్రి 8 గంటలకు మొదలైన గ ణేష్ నిమజ్జన శోభయాత్ర శు క్రవారం ఉదయం 11 గం టల వరకు కొనసాగింది. ఈ నేపథ్యంలో కుర్రగూడ సమీ పంలోని కడెం ప్రాజెక్టు బ్యా క్ వాటర్ ప్రాంతంలో గణేష్ మండప నిర్వాహకులు గణ పతిని నిమజ్జనం చేస్తుండ గా చుంచు రమేష్ (45) అ నే వ్యక్తి నీట మునిగాడు. వెంటనే గణేశ్ మండప ని ర్వాహకులు రమేష్ ను నీటి లో నుండి బయటకు తీసే స రికి అప్పటికే రమేష్ మృతి చెందినట్లు స్థానికులు తెలి పారు. ఈ విషయం తెలుసు కున్న కడెం ఎస్ఐ సాయి కి రణ్ పోలీసులు ఘటన స్థ లానికి చేరుకొని కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేప ట్టారు. మృతునికి భార్య ర మాదేవి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.

## సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

**కార్మికుల 6 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి**

**కార్మికుల సమస్యలపై ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**




**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నిధులు సింగరేణి సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కీలకమని అన్నారు. సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఆరు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపుగా లాభాల్లో న్యాయమైన వాటా అందించాలన్నారు. కార్మికులకు మెడికల్ బోర్డు విషయంలో జాప్యం లేకుండా ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, ఎలాంటి అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పారదర్శకంగా అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్, ఇతర భద్రతా పరికరాలను నాణ్యతతో సకాలంలో అందించాలని అన్నారు. డిస్మిస్ అయిన కార్మికుల కేసులను మానవతా దృక్పథంతో, నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీలించి, అర్హత ఉన్న కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. "కార్మికుల శ్రమకు గౌరవం -- హక్కులకు రక్షణ -- కుటుంబాలకు భద్రత" అనే లక్ష్యంతో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. "సింగరేణి బలపడాలి... కార్మిక కుటుంబాలు బాగుపడాన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, సీనియర్ నాయకులు బెర సత్యనారాయణ, నస్పూర్ పట్టణ అధ్యక్షులు కుర్ర చక్రవర్తి, నస్పూర్ జనరల్ సెక్రెటరీ చిరంజీవి, శ్రీరాంపూర్ ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య, రమణవేణి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జిట్టవేణి రేణుక, ప్రధాన కార్యదర్శి బొంగోని శిరీష, సృజన, కార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల మహేందర్, నాయకులు బొజ్జ నరసయ్య, అటుకుపురం సమ్మయ్య, బొద్దున రమేష్, బీఎంఎస్ ఏరియా సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాం విద్యా విధాన అధ్యయనానికి జన్నారం టీచర్ ఎంపిక



**జన్నారం,సెప్టెంబర్25 (ప్రజాజ్యోతి)**విదేశీ విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 32 మంది ఉపాధ్యాయుల జాబితాలో జన్నారం మండల అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చోటు దక్కించుకున్నారు. ప్రభుత్వం విదేశీ విద్యా అధ్యయనంలో భాగంగా ఫిన్లాండ్, వియత్నాం వంటి దేశాలకు ఉపాధ్యాయులను పంపుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వియత్నాంలోని విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది. మంచిర్యాల జిల్లా నుండి జన్నారం మండలం అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలకు చెందిన అంకం కరుణ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అజ్మీర రమేష్, నెమలికొండ కృష్ణ, కొంత మంజుల, గంధం శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. విజయ్ కుమార్, ఎంఈఓ బానావత్ రాజేందర్, చైర్మన్ రమాదేవి, పీఆర్టీయూ అధ్యక్షుడు కట్ట రాజ మౌళి, ప్రధాన కార్యదర్శి అనుముల రాజన్న తదితరులు కరుణను అభినందించారు.

## గుంతలమయంగా గుండి లింక్ రోడ్డు

**600 మీటర్ల రోడ్డును మధ్యలోనే వదిలేసిన డీబీఎల్ కంపెనీ**

**స్పందించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం: డీవైఎఫ్ఐ**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని బైపాస్ గుండి లింక్ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆరోపించారు. శుక్రవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్ రహదారి నిర్మాణాన్ని డీబీఎల్ కంపెనీ పూర్తి చేసినప్పటికీ, పక్కనే ఉన్న సుమారు 600 మీటర్ల లింక్ రోడ్డును మధ్యలోనే వదిలేసిందన్నారు. రోడ్డు పూర్తి చేయాలని గతంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడంతోపాటు కంపెనీ ప్రతినిధులను కలిసి కోరగా, పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదన్నారు. గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న రోడ్డుకే ఈ పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాల రహదారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ స్పందించి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్‌తోపాటు పవన్, శ్రీకాంత్, కళ్యాణ్, శశికాంత్, సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థికి కలెక్టర్ ఆర్థిక చేయూత



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ఆర్థిక ఇబ్బందు లు ప్రతిభా వంతులైన విద్యార్థుల ఉన్న త విద్యకు అడ్డంకిగా మార కూడదనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం అండగా నిలు స్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సిరికొండ మం దలం నారాయణపూర్ గ్రా మానికి చెందిన గిరిజన వి ద్యార్థి సీడాం అర్జున్ ఢిల్లీ లోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) ఫిజి క్స్‌లో సీటు సాధించిన సంద ర్భంగా కలెక్టర్ శుక్రవారం త న ఛాంబర్‌లో రూ.50 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రా మీణ ప్రాంతానికి చెందిన వి ద్యార్థి జాతీయ స్థాయి వి ద్యాసంస్థలో సీటు సాధిం చడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న విద్యా ర్థులు ఆర్థిక ఇబ్బందుల కార ణంగా ఉన్నత విద్యకు దూ రం కాకుండా జిల్లా యం త్రాంగం అవసరమైన సహా య సహకారాలు అందిస్తుం దని తెలిపారు. ఆర్థిక సహా యం అందించిన కలెక్టర్‌కు విద్యార్థి అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అ దనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏ వో వర్ణ తదితరులు పాల్గొ న్నారు.

## సామాజిక సేవలో వి పి ఎస్ కుటుంబం

**మున్సిపల్ ఛైర్పర్సన్ చేతు ల మీదుగా మహా అన్న దా న ప్రసాదం వితరణ**




**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని నేతాజీ చౌక్ ఉన్న వి పి ఎస్ కాంప్లెక్ ముందర దివం గత వెలమల పెద్ద సాయన్న జ్ఞాపకార్థం గత 18 సంవ త్సరాలుగా గణేష్ నిమజ నం పురస్కరించుకొని భక్తు లకు మహా ప్రసాదం వితర ణ చేస్తున్నారు. ఇందులో బాగంగా శుక్రవారం జరిగిన గణేష్ నిమజ్జనోత్సవం సం దర్భంగా భక్తులకు పులియో ర, మంచినీటి సౌకర్యము తో 4000 వేల మందికి విత రణ చేశారు.ఈ కార్యక్రమా నికి అదిలాబాద్ పట్టణ ప్రథ మ పౌరురాలు అయిన స్థా నిక మున్సిపల్ ఛైర్పర్సన్ బండారి అనూష సతీష్ దం పతులు పాల్గొని భక్తులకు మహా ప్రసాదం పంపిణీని చే శారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా, పట్టణ అధ్యక్షులు బాల శం కర్ క్రిష్ణ, ఊరే గణేష్, సా మాజిక కార్యకర్త పసుపుల, రాజు, కొత్తవార్ రాజేశ్వర్, బైరీ సాయన్న , విపిఎస్ కు టుంబ సభ్యులు సావిత్రి, రా జేశ్వర్, మౌనిక, సంతోష్, శైలజ, లక్ష్మీనారాయణ, సం పూర్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు.

# గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి





మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
గణపతి నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ స్వామి ఆలయం, లక్ష్మీ నారాయణ ఆలయంలో శుక్రవారం గణనాథుడిని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, భక్తులు, యువత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వినాయకుని ఆశీస్సులతో మంచిర్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును స్థానిక కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ, ఆలయాల




కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, కార్పొరేటర్లు, నాయకులు, గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఏలు, పీఆర్సీ, సీపీఎస్‌పై ప్రభుత్వం కీలక హామీలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన
టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి



**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కీలక హామీలు ఇవ్వడం పట్ల టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయాలకు కృషి చేసిన రాష్ట్ర టీజీజేఏసీ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లకు మంచిర్యాల జిల్లా టీజీజేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, జేఏసీ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించినట్లు గడియారం శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా దసరాకు రెండు డీఏలు, సంక్రాంతికి మరో డీఏ విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అలాగే ఈ నెలాఖరులోగా పీఆర్సీ నివేదికను తెప్పించి, మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన సీపీఎస్ రద్దుపై కమిటీ ఏర్పాటు చేస్తామని కూడా హామీ ఇచ్చిందన్నారు. ఉద్యోగుల ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర టీజీజేఏసీ నాయకత్వం చేస్తున్న కృషి అభినందనీయమని గడియారం శ్రీహరి పేర్కొన్నారు. ఉద్యో గుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమ లయ్యేలా భవిష్యత్‌లో కూడా టీజీజేఏసీ ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా టీజీజేఏసీ సెక్రటరీ జనరల్ వనజ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలకు ప్రభుత్వం హామీలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న టీజీజేఏసీ చైర్మన్, సెక్రటరీ జనరల్‌ను అభినందించారు. టీఎన్జీవోస్ అటవీ శాఖ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ కార్యదర్శి పొన్న మల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి హామీలు ఇవ్వడం ఉద్యోగులందరికీ సంతోషకర మైన విషయమన్నారు. రాష్ట్ర టీజీజేఏసీ నాయకత్వంపై ఉద్యోగులు ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా నాయకత్వం సమస్యల పరిష్కారా నికి కృషి చేసిందన్నారు. ఈ పరిణామాన్ని ఉద్యోగులందరూ ఐక్య కృషికి లభించిన సానుకూల ఫలితంగా భావించాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో టీజీజేఏసీ తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఉద్యోగు లందరూ సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పొన్న మల్లయ్య పిలుపునిచ్చారు

## చాయ్ బస్టర్ నూతన షాప్ ప్రారంభం



**తిర్యాణి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** తిర్యాణి మండల కేంద్రంలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద మన గ్రోమోర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చాయ్ బస్టర్ నూతన షాప్‌ను శుక్రవారం అనిల్ అన్న యువ సైన్యం ఫౌండర్ జువ్వాజి అనిల్ గౌడ్, తిర్యాణి సర్పంచ్ మడవి రాజేష్, ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలనతో షాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని ఎడెల్లి సాగర్‌కు వారు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన టీ, ఇతర పానీయాలు అందిస్తూ చాయ్ బస్టర్ మంచి ఆదరణ పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

నూతన జిల్లా అధ్యక్షుడు పూదరి తిరుపతి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి
ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక ప్రసాద్
మంచిర్యాల జిల్లా ఐఎన్టీయూసీ నూతన అధ్యక్షుడు పూదరి తిరుపతికి ఘన సన్మానం



**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి నూతన జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి కృషి చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక ప్రసాద్ సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు వారికి చట్టపరమైన హక్కులు, ఆర్థిక ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు. మంచిర్యాల జిల్లా ఐఎన్టీయూసీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మంచిర్యాల మున్సిపల్ కౌన్సిలర్ పూదరి తిరుపతి, రసూల్‌పల్లిలోని డాక్టర్ బి. జనక ప్రసాద్ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక ప్రసాద్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఐఎన్టీయూసీని మరింత బలోపేతం చేయడంతో పాటు సింగరేణి ప్రాంత కార్మికులకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందించాలని పూదరి తిరుపతికి సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు పేరం రమేష్, ఏ. రవీందర్

## నెట్ బాల్ లో సత్తా చాటిన స్లేట్ విద్యార్థులు - జోనల్ స్థాయికి ఎంపిక

**జన్నారం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి)**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు సత్తా చాటి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో స్లేట్ ఏ సీబీఎస్ఈ స్కూల్ నుండి వి.సాత్విక్, కె.సాయి దీక్షిత్, వి.రితిక, ఎల్.వర్షిణి, వి.శ్రీహిత, ఎ.శ్రీవర్ష, అలాగే స్లేట్ హైస్కూల్ నుండి కె.హర్షవర్ధన్, బి.కార్తీక్, పి.శ్రీనిత్య, బి.గాయత్రీ దేవి, బి.రిశ్విక్, కె.ఆర్యన్, టి.కృష్ణ తేజ, ఆర్.అక్షర జోనల్ స్థాయికి ఎంపికయ్యారని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి జోనల్ కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని, జోనల్ స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమని, భవిష్యత్తులో జాతీయ స్థాయి వరకు విద్యార్థులు ఎదిగేలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్స్ షిరీన్ ఖాన్, ప్రియ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నగేష్, జోష్నా, వినోద్, నాగరాజ్ విద్యార్థులను అభినందించారు.

## 38వ డివిజన్‌లో కాశీ విశ్వేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనగా వినాయక చవితి నవరాత్రులు

**వినాయక నిమజ్జన శోభాయాత్రలో పూదరి విజయరాణి తిరుపతి**





**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్‌లో కాశీ విశ్వేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పూదరి విజయరాణి తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్, డివిజన్ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకల పంపిణీ.



**జన్నారం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం కిష్టాపూర్ అంగన్వాడి విద్యార్థులకు పీసీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అక్షరాభ్యాసం నిర్వహించి 50 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దయాగుణం కలిగిన మాదాడి పూర్ణచంద్రరావు పేరిట పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడం కోసమే పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.వాణి, అంగన్వాడీ టీచర్ స్వరూప, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, సాయి కిరణ్, ఇప్ప మహేష్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## చివరి వ్యక్తి అభ్యున్నతే దీన్ దయాళ్ ఉపాధ్యాయ లక్ష్యం

**ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాల ద్వారా సమాజ సేవ**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల , 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాల ద్వారా సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా పనిచేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మంచిర్యాలలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ దేశం, సమాజం పట్ల అంకితభావంతో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరి అభ్యున్నతి, ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, పట్టి వెంకట కృష్ణ, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, వైద్య శ్రీధర్, ముదాం మల్లేష్, అర్జకొండ శ్రీనివాస్, బల్ల రవి, రెడ్డిమళ్ల అశోక్, కొండ వెంకటేష్, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పీటీజీ విద్యార్థులు ఎంపిక



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పీటీజీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 17న ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పీటీజీ పాఠశాలకు చెందిన యు.అంజన్న 100 మీటర్ల పరుగు, ఆర్.అర్జున్ 1000 మీటర్ల పరుగులో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వారు పాల్గొననున్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ ఎన్.సుజాత తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ కృష్ణచారి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ గణేష్, అధ్యాపకులు సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ హైదర్, సారంగపాణి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గుండం లక్ష్మణ్, కోచ్ విద్యాసాగర్ ఆకాంక్షించారు.

## వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం



**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వయోవృద్ధులతో పాటు పలువురు పౌరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రస్తుతం వైరల్ జ్వరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన డాక్టర్ శ్రీమతి స్నేహితతో పాటు వైద్య సిబ్బంది శ్రీమతి దీక్షిత రాణి, శ్రీమతి అంజలి, శ్రీమతి సునంద సిస్టర్లకు తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరాన్ని సజావుగా నిర్వహించిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 12, 41, 42, 43, 44 డివిజన్ల నుంచి వయోవృద్ధులను అధిక సంఖ్యలో వైద్య శిబిరానికి తీసుకువచ్చిన ఆయా డివిజన్ల కార్పొరేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్. రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గురుమూర్తికి పార్టీ నేతల ఘన సత్కారం

**బూరుగుడా నుంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గురుమూర్తి**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం బూరుగుడా గ్రామపంచాయతీకి చెందిన గాజుల గురుమూర్తి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి గురుమూర్తిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బూరుగుడా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కమిటీతో పాటు ఓబీసీ సెల్ కమిటీ ఏర్పాటుపై నాయకులు చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాల విస్తరణపై సమాలోచనలు జరిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గాజుల జక్కన్న, మాజీ సర్పంచ్ కాశన్న, పూదరి నారాయణ, ఆసిఫాబాద్ మండల అధికార ప్రతినిధి బొమ్మనేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా కుంటాల శంకర్





**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కుంటాల శంకర్ శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ శంకర్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుంటాల శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు, సురేఖమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఎస్సీ సెల్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అ న్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చేయూత

**మాజీ డీసీసీ అధ్యక్షుడు లబ్ధిదారులకు చెక్కుల అందజేత**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని చోర్పల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక చేయూత లభించింది. గ్రామానికి చెందిన మిట్ట వెంకటేశంకు రూ.16 వేలు, జాడి లక్ష్మీనారాయణకు రూ.13 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు మంజూరైన చెక్కులను జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరుకు సహకరించిన ఎమ్మెల్సీ దండే విఠల్‌కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మసాదే చరణ్, ఎంఏ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్,మొర్రిగూడ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం.





**జన్నారం, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** జన్నారం మండలంలోని కిష్టాపూర్ 1 మరియు 2 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. వాణి మరియు మండలంలోని మొర్రి గూడ అంగన్వాడీ కేంద్రం 2 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంఘ కవిత ల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి కవిత లు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం ఎంతో కీలకమని, కావున అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ మొర్రిగూడ గ్రామాల సర్పంచులు వాసాల నరేష్, విజయ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## "ప్రజాజ్యోతి" కథనానికి స్పందించిన అధికారులు




**మంచిర్యాలరూరల్ సెప్టెంబర్25(ప్రజాజ్యోతి)**మున్సిపల్ కార్మికుల వేతన సమస్యపై ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన కథనం పై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. కార్మికుల వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం పై ఈ నెల 21న ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన " పారిశుధ్య కార్మికులకు వేతన రోదనలు" కథనాన్ని సీరియస్ తీసుకున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కార్మికులకు వేతనాలు చెల్లించారు. ఈనేపథ్యంలో ఈనెల 24న కార్మికులకు రెండు నెలల వేతనాలను చెల్లించారు. సుమారుగా 65 మంది కార్మికులకు రూ.18 లక్షల మేర వేతనాలు అందించినట్లు తెలిసింది. చాలా రోజులుగా వేతనాల కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు ఈ చెల్లింపులతో ఊరట లభించింది. తమ శ్రమకు సంబంధించిన వేతనాలు అందడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యను గుర్తించి వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కమిషనర్,ఇతర అధికారులకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తమ సమస్యను పాలకవర్గంతో పాటుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి దోహదపడిన ప్రజాజ్యోతి పత్రికకు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గణనాథుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల,25, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రతిష్ఠించిన పలు వినాయక మండపాలను మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

## ఎన్నికలు జరిగే వరకు అన్ని రిజిస్టర్డ్ సంఘాలకు సమాన హోదా కల్పించాలి

## టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి లు డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించే వరకు సింగరేణిలోని అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని కోరారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-5 గనిలో ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆర్ఎల్‌సీ, సింగరేణి యాజమాన్యం ప్రకటించిన ఎన్నికల నియమావళి, సర్క్యులర్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఎన్నికల ముందు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీల్లో అనేక అంశాలు అమలు కాలేదని టీఎన్‌జీకేఎస్ తరఫున ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా తమ సంఘంపై, బీఆర్‌ఎస్‌పై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారన్నారు. గతంలో వారసత్వ ఉద్యోగాలు, సింగరేణిలో ప్రైవేటీకరణ తదితర అంశాల్లో జాతీయ కార్మిక సంఘాల వైఖరిపై కూడా వారు ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు నాయుడు హయాంలోని విధానాలు, ఎల్‌పీజీ విధానాలకు మద్దతు, సింగరేణిలో ప్రైవేట్ సర్ఫేస్ మైనింగ్‌కు సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ అప్పటి పరిణామాలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ప్రైవేట్ సర్ఫేస్ మైనర్‌కు స్వాగతం పలికింది ఎవరో కార్మికులకు తెలుసని అన్నారు. సింగరేణిలో పీఎంఈ, స్పోర్ట్స్ మస్టర్ వంటి అంశాలతో పాటు వృత్తి పన్ను రద్దు, మ్యాచింగ్ గ్రాంట్, తెలంగాణ ఇంక్రిమెంట్, జీతంలో ఒక శాతం ఎలక్ట్రికల్ చార్జీల రద్దు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణానికి వడ్డీలేని రుణం, ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యను అభ్యసించే కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు తదితర అంశాల్లో తమ సంఘం హయాంలో హక్కులు సాధించామని వారు తెలిపారు. ఏఐటీయూసీ ప్రకటించిన 24 డిమాండ్లపై కూడా వారు ప్రశ్నలు సంధించారు. 24 డిమాండ్లు సాధించామని చెబుతున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం, ఆర్ఎల్‌సీ వద్ద కుదిరిన 12(3) ఒప్పందాన్ని కార్మిక వర్గం ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గనులు, డిపార్ట్‌మెంట్లలో కనీస మౌలిక సదుపాయాల కొరతతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. రోజువారీగా ఉపయోగించే పీపీఈ కిట్లతో పాటు కోల్ కట్టర్, టింబర్‌మెన్‌లకు అవసరమైన బిట్లు, రాడ్లు, లైన్‌మెన్ కీల్స్, సిమెంట్,



రెజిన్ క్యాప్సూల్స్ వంటి అవసరమైన సామగ్రిని యాజమాన్యం సమకూర్చేలా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు కావస్తున్న నేపథ్యంలో వాస్తవ లాభాలను ప్రకటించడంలో జాప్యానికి కారణాలను వెల్లడించాలని, వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి 36 శాతం లాభాల వాటాను కార్మికులకు అందించాలని కోరారు. రాజజూ అధికారిక గణాంకాల్లో 2025--26 సంవత్సరానికి ఉత్పత్తి, డిస్పాచ్ తదితర ఆర్థిక--ఉత్పత్తి వివరాలు నమోదు చేయబడ్డాయన్నారు . టీఎన్‌జీకేఎస్ పట్ల కార్మికుల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఇతర సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, మౌలిక సదుపాయాల కోసం తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 78 మంది కార్మికులు టీఎన్‌జీకేఎస్‌లో చేరారు. టీఎన్‌జీకేఎస్ పోరాటాలకు ఆకర్షితులై ఆర్‌కే-5 గనిలో పనిచేస్తున్న సీనియర్ కార్మిక నాయకుడు రామిడి మహేందర్‌రెడ్డితో పాటు వివిధ సంఘాలకు చెందిన 78 మంది కార్మికులు టీఎన్‌జీకేఎస్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు. వారికి ముఖ్య అతిథులు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పెట్టెం లక్ష్మణ్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి. లాలా, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి వెంగళ్‌కుమార్, ఉడిమ్ మల్లేష్, ఫిట్ సెక్రటరీ దుర్గం రవి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పాపిరెడ్డి, డివిజన్ నాయకులు గోవిందుల రమేష్, చంద్రగిరి మల్లేష్, చిప్ప రమేష్, సురేందర్‌రెడ్డి, చిలుకూరి జగదీష్, దేవేందర్, రాజునాయక్, జైపాల్‌రెడ్డి, పాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**ప్రతి ఒక్కరూ సమయపాలన, నియమ నిష్ఠలు పాటించాలి**

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**గణపతి నిమజ్జన శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అదే భక్తిభావంతో నిమజ్జన కార్యక్రమాన్ని కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు కోరారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నిమజ్జన శోభాయాత్రలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు జెండా ఊపి గణపతి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిమజ్జన వేడుకల్లో ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, నియమ నిష్ఠలతో, పరస్పర సహకారంతో ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈసారి గోదావరిఖని సమీపంలోని గోదావరిలో కాకుండా గూడెం గోదావరిలో గణపతి విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడెం వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టి నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్,



మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫార్మసీ డే సందర్భంగా ఫార్మాసిస్టులకు ఘన సన్మానం



**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఫార్మసీ డే సందర్భంగా ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం మున్సిపాలిటీ వెంకటాద్రి టౌన్‌షిప్ చౌదరిగూడలోని మెడిప్లస్ ఫార్మసీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కె. శిరీష, కె. హర్షితలను వారు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. వైద్యులు సూచించిన మందులను ప్రజలకు అందించడంతో పాటు, మందులను ఎప్పుడు, ఎంత మోతాదులో, ఏ విధంగా వినియోగించాలి, వాటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఫార్మాసిస్టులు ముఖ్యమైన బాధ్యతను నిర్వహిస్తున్నారని తెలిపారు. భారతదేశంలో దాదాపు పది లక్షల మంది ఫార్మాసిస్టులు నమోదు చేసుకుని ఉన్నారని, వైద్యులు, నర్సులతో పాటు ఫార్మాసిస్టులు కూడా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలక భాగస్వాములని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, క్రమం తప్పకుండా మందులు వినియోగించే వారికి సరైన మందులు, సరైన మోతాదు, సరైన సమయంలో అందించడం ఎంతో అవసరమన్నారు. ప్రజలు తమకు తాముగా మందులు వేసుకోవడం, వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయాటిక్స్ వంటి మందులను వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ కారణంగా దుష్ప్రభావాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ఇటువంటి అంశాలపై ఫార్మాసిస్టులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. "ఫార్మాసిస్టు అంటే కేవలం మందులు అందించే వ్యక్తి మాత్రమే కాదు... ప్రజల ఆరోగ్య భద్రతలో భాగస్వామి" అని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. మందులపై సరైన అవగాహన కల్పించడం, మందుల వినియోగంలో జాగ్రత్తలు సూచించడం, వైద్యుల ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులను అందించడం వంటి బాధ్యతలను ఫార్మాసిస్టులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు కంచె బీరయ్య, ఆరే ప్రభాకర్, కొట్టె మల్లయ్య, ఎం. రాజనర్సు, చుక్కల నర్సయ్య, ఎం. సత్యనారాయణ, టి. శ్రీనివాస్, సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో ఘనంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాలు



మంచిర్యాల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మార్మోగిన వందేమాతరం గీతాలాపన

**దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడమే లక్ష్యం**

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం, శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో ఘనంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలలతో పాటు 18 ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 6500 మంది విద్యార్థులతో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపింపజేశారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన వందేమాతరం కార్యక్రమంలో ముఖ్య వక్తగా విభాగ అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదని, భారతమాత పట్ల దేశభక్తిని, జాతీయ ఐక్యతను, బాధ్యతా భావాన్ని పెంపొందించే స్ఫూర్తిదాయక గీతమని అన్నారు. వందేమాతరం గీతం తరతరాలకు దేశభక్తి స్ఫూర్తిని అందిస్తూ, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకునేలా చేస్తుందని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని, విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సంస్కారం, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. దేశం పట్ల ప్రేమను మాటల్లోనే కాకుండా మన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం ద్వారా చాటాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో జరిగిన కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు శ్రీమతి షేర్ శ్రీలక్ష్మి, సుధమల్ల హరికృష్ణ లు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. జిల్లావ్యాప్తంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆచార్యులు, ప్రధానాచార్యులు, ప్రబంధ కార్యవర్గ సభ్యుల కృషి పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

## హాలేజ్ ప్రమాదాలను నివారించాలి

**రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం**

**అవర్ ఏమ్ జీరో హామ్ నినాదాన్ని ఆచరణలో సాధ్యం చేయాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**





**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థలో రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవర్ ఏమ్ జీరో హామ్ నినాదాన్ని ఆచరణలో సాధ్యం చేసే దిశగా ముందుకు సాగాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించ డమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే దాని మూల కారణాలను విశ్లేషించి, పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టినప్పుడే ప్రమాదాలను నియంత్రించగలమని అ న్నారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌస్‌లో డీజీఎంఎస్ అధికారుల బృందం ఆధ్వర్యంలో హాలేజ్ ప్రమాదాల నివారణపై శుక్రవారం వర్క్‌షాప్ ను నిర్వహించారు. డీఎంఎస్ (మైనింగ్) డా. సాగేష్ కుమార్, డీడీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీఎంఎస్ (మెకానికల్) అనికేత్ సింగ్ పర్యవేక్షణలో, ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, ప్రాజెక్టు ఇంజనీర్లు, మేనేజర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు. ముందుగా ఇటీవల చోటుచేసుకున్న హాలేజ్ సంబంధిత ప్రమాదాలపై ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గనుల వారీగా జరిగిన ప్రమాదాలు, వాటికి దారితీసిన కారణాలు, భవిష్యత్‌లో అవి పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలను డీజీఎంఎస్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. గనుల ఏజెంట్లు, మేనేజర్ల నుంచి వివరాలు సేకరించి ప్రమాదాల తీరుతెన్నులు, నివారణ చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో రక్షణకే ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. అవర్ ఏమ్ జీరో హామ్ లక్ష్య సాధన దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. దురదృష్టవశాత్తు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు వాటి మూల కారణాలను విశ్లేషించి, భవిష్యత్‌లో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. రూట్ కాజ్ ఎనాలసిస్ ద్వారా ప్రమాద కారణాలను గుర్తించి, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఎస్ఓపీ, ఎస్ఎంపీలకు అదనంగా సంబంధిత అంశాలను చేర్చి కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.డీఎంఎస్ (మైనింగ్) డా. సాగేష్ కుమార్ మాట్లాడుతూ హాలేజ్ ప్రమాదాలను ఏమాత్రం ఉపేక్షించరాదని అన్నారు. టెక్నికల్ కంట్రోల్స్, అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్స్, సబ్‌స్టిట్యూట్ కంట్రోల్స్ ద్వారా హాలేజ్ ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. రక్షణ సూత్రాలను కచ్చితంగా పాటించడం ద్వారా హాలేజ్ ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్, ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ సురేష్, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణతో పాటు అన్ని గనుల మేనేజర్లు, ఇంజనీర్లు, రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు కార్మికుల పెన్షన్ పథకంపై వాబుదారీతనానికి ఎవరు బాధ్యులు....?

**కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదికలో పలు అంశాల ప్రస్తావన**

**రూ.42,391.63 కోట్ల యాక్చూరియల్ బాధ్యత**

**దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ పెట్టుబడుల్లో రూ.315.35 కోట్ల నష్టం**

**మంచిర్యాల, 25, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** బొగ్గు కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగుల సామాజిక భద్రతకు కీలకమైన కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998 (సీఎంపీఎస్) ఆర్థిక స్థిరత్వం, పెన్షన్ పెంపు, నిధుల పెట్టుబడుల నిర్వహణ, సంస్కరణల అమలు, సంస్థాగత జవాబుదారీతనం వంటి అంశాలపై మరోసారి చర్చకు వచ్చింది. కాగ్ నివేదికలు, పార్లమెంటరీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసులు, బొగ్గు మంత్రిత్వ శాఖ రికార్డులను ఉటంకిస్తూ ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ పెన్షనర్స్ ఈ అంశాలను ప్రస్తావించింది.

**రూ.42,391.63 కోట్ల యాక్చూరియల్ బాధ్యత**

కాగ్ రిపోర్ట్ నంబర్--1 ఆఫ్ 2023ను ఉటంకిస్తూ, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998కు సంబంధించిన యాక్చూరియల్ పెన్షన్ బాధ్యత రూ.42,391.63 కోట్లుగా పేర్కొన్నట్లు అసోసియేషన్ తెలిపింది. ఇంత భారీ బాధ్యత ఉన్న నేపథ్యంలో యాక్చూరియల్ సిఫారసులను నిర్ణీత కాలవ్యవధిలో ఖరారు చేసి అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం, తప్పుగా పెన్షన్ నిర్ణయించడం, కొంతమంది గని కార్మికులకు తగిన కవరేజీ లేకపోవడం, కొన్ని సందర్భాల్లో అధిక పెన్షన్ చెల్లింపులు, పర్యవేక్షణ--నియంత్రణలో లోపాలు వంటి అంశాలను కాగ్ పరిశీలనల్లో ప్రస్తావించినట్లు తెలిపింది.

**దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ పెట్టుబడుల్లో రూ.315.35 కోట్ల నష్టం**

పెన్షన్ నిధుల పెట్టుబడులకు సంబంధించి దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో చేసిన పెట్టుబడులు కూడా చర్చకు వచ్చాయి. ఈ పెట్టుబడుల కారణంగా రూ.315.35 కోట్ల నివారించగల నష్టం జరిగినట్లు కాగ్ పరిశీలనలో పేర్కొన్నట్లు అసోసియేషన్ వివరించింది. వేలాది మంది మాజీ బొగ్గు కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్ ఆర్థిక భద్రతకు పెన్షన్ నిధులు ఆధారంగా ఉన్నందున, నిధుల పెట్టుబడుల్లో పారదర్శకత, భద్రత, పర్యవేక్షణ మరింత పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

**2020లోనే పునర్వ్యవస్థీకరణకు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసు**

పార్లమెంటరీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రిపోర్ట్ నంబర్--2193ను కూడా అసోసియేషన్ ప్రస్తావించింది. ఈ నివేదికను 2020 మార్చి






18న పార్లమెంటులో సమర్పించినట్లు తెలిపింది. కోల్ మైన్స్ పెన్షన్ స్కీంను సమీక్షించి, పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన చర్యలను ఆలస్యం చేయకుండా చేపట్టాలని కమిటీ సూచించినట్లు వివరించింది. అయితే, పెన్షన్ వ్యవస్థకు సంబంధించిన కొన్ని యాక్చూరియల్ సిఫారసుల అమలుపై కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధుల నుంచి బోర్డులో వ్యతిరేకత ఉన్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ రాజ్యసభలో ఇచ్చిన సమాధానాన్ని ఉటంకిస్తూ అసోసియేషన్ పేర్కొంది. ఈ పరిణామం పెన్షన్ సంస్కరణల అమలుపై కొనసాగుతున్న చర్చకు మరింత ప్రాధాన్యతను తెచ్చింది.

**5.77 లక్షల మందికి పైగా పెన్షనర్లు**

అసోసియేషన్ గణాంకాల ప్రకారం కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998 పరిధిలో ప్రస్తుతం 5,77,039 మంది పెన్షనర్లు, సుమారు 2,99,896 మంది లైవ్ మెంబర్లు ఉన్నట్లు పేర్కొంది. 2024--25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 28,108 కొత్త పెన్షన్ క్లెయిమ్‌లు పరిష్కరించగా, అదే కాలంలో సుమారు రూ.5,610 కోట్లను పెన్షన్ల రూపంలో చెల్లించినట్లు తెలిపింది.

**పెన్షనర్ల ప్రధాన డిమాండ్లు.........**

పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్‌లో తగినంత పెంపు, 'ఒకే గ్రేడ్--ఒకే పెన్షన్' సూత్రాన్ని పరిశీలించడం, డియర్‌నెస్ రిలీఫ్ అందించడం, యాక్చూరియల్ సిఫారసులను నిర్ణీత కాలంలో అమలు చేయడం వంటి డిమాండ్లను అసోసియేషన్ ముందుకు తెచ్చింది. అలాగే పెన్షన్ నిధుల పెట్టుబడుల్లో మరింత పారదర్శకత, భద్రత, సిఎంపిఎఫ్ఓ కు స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ, పెన్షన్ పథకం--ప్రయోజనాలను క్రమం తప్పకుండా సమీక్షించడం, స్థిరమైన నిధుల వ్యవస్థతో సిఎంపిఎస్ ను కాలపరిమితిలో పునర్వ్యవస్థీకరించడం వంటి అంశాలను కూడా ప్రస్తావించింది.

**మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పథకం**

కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998 31 మార్చి 1998 నుంచి అమల్లోకి వచ్చింది. దాదాపు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ పథకంలో కాలానుగుణంగా సంస్కరణలు, ఆర్థిక సమీక్షలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2026 మే 18న బొగ్గు మంత్రిత్వ శాఖ జీఎస్ఆర్ 370(ఈ) ద్వారా సీఎంపీఎస్--1998లోని పేరా 12కు సవరణ నోటిఫికేషన్ జారీ చేసినట్లు కూడా అసోసియేషన్ ప్రస్తావించింది.

**జవాబుదారీతనం, పారదర్శకతపై దృష్టి**

బొగ్గు గనుల్లో దశాబ్దాలపాటు పనిచేసిన కార్మికులకు పెన్షన్ పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతకు కీలకమైన ఆధారం. ఈ నేపథ్యంలో పెన్షన్ సరిపోతుందా? భవిష్యత్ ఆర్థిక స్థిరత్వం ఎలా ఉంటుంది? పెన్షన్ నిధుల పెట్టుబడులకు ఎవరు బాధ్యత వహించాలి? యాక్చూరియల్ సిఫారసులు ఎప్పుడు అమలవుతాయి? సంస్కరణలకు కాలపరిమితి ఏమిటి? వంటి ప్రశ్నలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పెన్షన్ ప్రయోజనాల సమృద్ధి, నిధుల భద్రత, పారదర్శక పెట్టుబడులు, ఆర్థిక స్థిరత్వం, సంస్థాగత జవాబుదారీతనం వంటి అంశాలను సమన్వయం చేస్తూ కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998పై సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందనే చర్చ ముందుకు వచ్చింది.

## బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

**మహేష్ వర్మ**

**బీసీ రాజ్యాధికార యాత్రలో పాల్గొనేందుకు టీఆర్పీ నాయకుల పాదయాత్ర**

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర పాదయాత్రలో పాల్గొనేందుకు టీఆర్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ నాయకత్వంలో జిల్లా, మండల నాయకులు బయలు దేరారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించి బీసీలు, బహుజనుల ఆత్మగౌరవ జెండాను ఎగురవేసి ప్రజల్లో భరోసా కల్పించిన తీన్మార్ మల్లన్న, బీసీ రాజ్యాధికార యాత్రతో మరో చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అగ్రవర్ణ నాయకుల రాజకీయ ఆధిపత్యాన్ని అంతం చేసి బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించడంతో పాటు ఎవరెంతో వారికి అంతా వాటా అందించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం పనిచేస్తుందని మహేష్ వర్మ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీసీల రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా బహుజన మేధావులు, ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనులు ఐక్యంగా ముందుకు వచ్చి బీసీ రాజ్యాధికార యాత్రలో భాగస్వాములు కావాలని కోరారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తున్న బీసీ ద్రోహులను ప్రజలు గమనిస్తున్నారని, అగ్రవర్ణ పార్టీలకు, నాయకులకు ప్రజలే తమ ఓటు ద్వారా సమాధానం చెబుతారని అన్నారు. ఆత్మగౌరవంతో అధికారాన్ని సాధించి, ఎవరెంతో వారికి అంతా వాటా అందిస్తూ నిజమైన ప్రజా రాజకీయాలను ప్రజలకు అందించి సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ



రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతుందని మహేష్ వర్మ తెలిపారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలు







**ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం..**

**ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం**

**మంచిర్యాల, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా సింగరేణి ప్రధాన ఆస్పత్రి ఫార్మసిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా చరక మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి ఎం. నిర్మల అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్లు డా. ఉషా, డా. సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి ఎం. నిర్మల, స్టోర్స్ ఇన్‌చార్జ్, సీనియర్ ఫార్మసిస్ట్ శ్రీ పి. మాధవ నాయక్ లు మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రపంచ ఫార్మసిస్ట్ డే థీమ్ లి"ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్తీయర్ ఫ్యూచర్స్ కు అనుగుణంగా ఫార్మసిస్టులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు ఔషధ రంగంలో వస్తున్న నూతన మార్పులను నిరంతరం అధ్యయనం చేస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. సురక్షితమైన ఔషధ వినియోగం, సరైన ఔషధ సమాచారం, సమయానుకూల సేవల ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మాణంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సింగరేణి ఆస్పత్రుల్లో, ముఖ్యంగా ప్రధాన ఆస్పత్రిలో ఫార్మసిస్టుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ఫార్మసీ సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చీఫ్ ఫార్మసిస్ట్, చీఫ్ ఎక్స్‌రే టెక్నీషియన్, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్, వార్డు ఇన్‌చార్జ్ నర్సులు తదితర కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని, దీనివల్ల వైద్య సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను కోరారు. ముఖ్య అతిథి డా. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ ఫార్మసిస్ట్‌తో పాటు ఎక్స్‌రే, ల్యాబ్ టెక్నీషియన్ తదితర ఖాళీ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఫార్మసిస్టులు అందిస్తున్న సేవలను అభినందించారు. మరింత అంకితభావంతో, సమర్థవంతంగా నాణ్యమైన సేవలను కొనసాగించాలని సూచించారు. ఖాళీగా ఉన్న ఫార్మసిస్టుల పోస్టులను భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డేను ఘనంగా నిర్వహించిన ప్రధాన ఆస్పత్రి ఫార్మసిస్టులను అభినందించారు. అనంతరం సీనియర్ ఫార్మసిస్ట్ శ్రీమతి దోస నాగ గీతను ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులు, వైద్యులు, ఫార్మసిస్టులు, ఆస్పత్రి సిబ్బంది పరస్పరం ప్రపంచ ఫార్మసిస్ట్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, శ్రీ జి. వెంకటరెడ్డి, ఫార్మసిస్టులు శ్రీమతి వాణిశ్రీ, శ్రీమతి లక్ష్మీకాంత, శ్రీమతి నాగ గీత, శ్రీమతి అచ్చమ్మ, శ్రీమతి స్నేహలత, శ్రీమతి మంజుల, శ్రీమతి బిందు, శ్రీమతి మమత, ఎ. మోహన్, టెక్నీషియన్ సిబ్బంది ప్రకాష్, అజ్మీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి







**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**


**మంచిర్యాల,25, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ప్రజలకు నిరంతరం శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నస్పూర్‌లోని ఆర్కే–6 వద్ద నిర్మిస్తున్న 1,000 కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్), హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1,500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈఎల్ఎస్ఆర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పనులను నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి శ్రామిక బలాన్ని పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులు, ఎల్పీజీ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అధికారులు, డీలర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ–కెవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, ఎల్పీజీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను సీఎంపీఎఫ్ఓ, సీఎంపీఎస్‌లో చేర్చాలి

## బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

## కేంద్ర బొగ్గు మంత్రికి అఖిల భారతీయ కోయలా పెన్షనర్స్ మహాసంఘం వినతి

**మంచిర్యాల, 25,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్ట్ కార్మికులను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ (సీఎంపీఎస్)–1998 పరిధిలోకి తీసుకురావాలని అఖిల భారతీయ కోయలా పెన్షనర్స్ మహాసంఘం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర బొగ్గు మంత్రి జి. కిషన్ రెడ్డికి మహాసంఘం మహామంత్రి రమేష్ రాజం బల్లేవార్ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)తో పాటు ఇతర బొగ్గు గనుల్లో పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరి వేతనాల నుంచి భవిష్యనిధి కోసం పీఎఫ్ మొత్తాలు మినహాయిస్తున్నప్పటికీ, బొగ్గు పరిశ్రమకు ప్రత్యేకంగా అమలులో ఉన్న సీఎంపీఎఫ్ఓ, సీఎంపీఎస్–1998 సామాజిక భద్రతా వ్యవస్థకు అనేక మంది దూరంగా ఉన్నారన్నారు.అర్హత నిబంధనలు పూర్తి చేసిన కాంట్రాక్ట్ కార్మికులను సీఎంపీఎఫ్ఓ పరిధిలోకి తీసుకురావచ్చని, సీఎంపీఎఫ్ చట్టంలోని నిబంధనల్లో కాంట్రాక్టర్‌ను కూడా ఎంప్లాయర్ నిర్వచనంలో చేర్చిన అంశాన్ని మహాసంఘం ప్రస్తావించింది. అలాగే 2022 వరకు నిర్వహించిన తాజా యాక్చురియల్ మదింపు నివేదిక ఆధారంగా పెన్షన్ నిధిలో సుమారు రూ.47,961 కోట్ల యాక్చురియల్ లోటు ఉన్నట్లు సీఎంపీఎఫ్ఓ అధికారుల సమాచారం మేరకు అని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులను సీఎంపీఎఫ్ఓ, సీఎంపీఎస్‌లో చేర్చడం వల్ల సీఎంపీఎఫ్ఓ సభ్యుల సంఖ్య, చందాల ఆధారం పెరిగి పెన్షన్ నిధిని దీర్ఘకాలికంగా బలోపేతం చేయడానికి దోహదపడుతుందని మహాసంఘం అభిప్రాయపడిందని వివరించారు. అదే సమయంలో కాంట్రాక్ట్ కార్మికులకు భవిష్యనిధి, పెన్షన్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుతాయని, ప్రస్తుతం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్ పేరుతో జరుగుతున్న మినహాయింపులను సమీక్షించి, సీఎంపీఎఫ్ఓ/సీఎంపీఎస్ వర్తించే కార్మికుల చందాలను నిబంధనల ప్రకారం సీఎంపీఎఫ్ఓలో జమ చేయాలని కోరారు.కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలు, ఎస్‌సీసీఎల్, ఇతర సంబంధిత బొగ్గు సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులపై కంపెనీలు, కాంట్రాక్టర్ల ద్వారా సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఈపీఎఫ్‌లో పీఎఫ్ జమ అవుతున్న కార్మికుల అర్హతలను పరిశీలించి తగిన విధంగా సర్దుబాటు చేయాలని, ఇప్పటివరకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుంచి మినహాయించిన పీఎఫ్ మొత్తాల వివరాలను అందుబాటు లోకి తీసుకురావాలని, భవిష్యత్తులో నియమితులయ్యే అర్హులైన కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపీఎఫ్ఓ/సీఎంపీఎస్ విషయంలో ఏకరీతి విధానం అమలు చేయాలని, కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలు, ఎస్‌సీసీఎల్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.సీఎంపీఎఫ్ఓ పెన్షన్ నిధిలో ఉన్న యాక్చురియల్ లోటును దృష్టిలో ఉంచుకుని కాంట్రాక్ట్ కార్మికులను సీఎంపీఎఫ్ఓ/ సీఎంపీఎస్‌లో చేర్చే ప్రతిపాదనపై ఆర్థిక, యాక్చురియల్ అధ్యయనం నిర్వహించి దీర్ఘకాలిక ప్రభావాలను అంచనా వేయాలని కూడా మహాసంఘం కోరిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల ప్రయోజనాలకే పరిమితం కాకుండా బొగ్గు పరిశ్రమ సామాజిక భద్రతా వ్యవస్థను మరింత విస్తృతం, బలోపేతం చేయడమే తమ ప్రతిపాదన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.


राष्ट्र हित — उद्योग हित — मजदूर हित

**अखिल भारतीय कोयला पेन्शनर्स महासंघ**

(संलग्न : भारतीय मजदूर संघ)

**Akhil Bharatiya Koyla Pensioners' Mahasangh**

(Affiliated to Bharatiya Mazdoor Sangh)

Regd. No. NGP-5951

पत्रांक – अ.भा.को.पे.महासंघ / महामंत्री / पे.को.लि.अधिवेशन / 2026 / 10 दि. 25.09.2026

प्रति,
मान. जी.किशन रेड्डी जी,
कोयला मंत्री, भारत सरकार
नई दिल्ली।

विषय :– सम्पुर्ण कोयला उद्योग में कार्यरत पात्र ठेका श्रमिकों को कोल माईन्स प्रोविडन्ट फंड (CMPFO) एवं कोल माईन्स पैशन स्कीम (CMPS) में संमिलीत करने तथा उनके PF अंशदान को CMPF व्यवस्था में जमा किए जाने के सम्बन्ध में।

महोदय,

अखिल भारतीय कोयला पेंशन महासंघ (भारतीय मजदूर संघ से संलग्न) आपके संज्ञान मे कोयला उद्योग से जुडे एक अत्यंत महत्वपूर्ण विषय को प्रस्तुत करना चाहता है कि, कोयला उद्योग में कोल इंडिया लिमिटेड एवं उसकी साहाय्यक कम्पनियों, सिंगरेनी कोलिरिज कम्पनी लिमीटेड तथा अन्य कोयला खनन प्रतिष्ठानों में बडी संख्या में ठेका श्रमिक कार्यरत है, यह श्रमिक कोयला उत्पादन एवं खनन गतिविधीयों में महत्वपूर्ण योगदान दे रहे है. इनके वेतन से भविष्य निधी के लिए अंशदान की कटौती भी की जाती है।

हमारे संज्ञान में यह विषय आया है कि, कोयला उद्योग में कार्यरत अनेक ठेका श्रमिकों के वेतन से PF की राशी काटकर EPF व्यवस्था में जमा की जा रही है, जब कि कोयला उद्योग के लिए ब्रिटीश काल से (आझादी के पूर्व से) COAL Mines Provident Fund Organization (CPMFO) एवम् Coal Mines Pension Scheme (CMPS) 1998 की स्वतंत्र वैधानिक सामाजिक सुरक्षा व्यवस्था विद्यमान है।

CMPFO की आधिकारीक जानकारी के अनुसार पात्रता की शर्ते पुरी करने वाले ठेका श्रमिक भी (CMPFO) के अन्तर्गत कवर किये जा सकते है, तथा Principal Employer द्वारा अंशदान जमा किया जाना है, CMPF Act की धारा 2(d) में भी Contractor के माध्यम से कार्यरत व्यक्ती को Employer की परिभाषा में शामिल किया गया है। एक महत्वपूर्ण तथ्य इस विषय की गंभीरता इसलिए और बढ जाती है, क्योंकी अखिल भारतीय कोयला पैशनर्स महासंघ द्वारा भेजे गये पत्र क्र. ABKPMS / महामंत्री / 2026 / 03 / दिनांक 28.07.2026 के संबंध में माननीय सहायक आयुक्त CMPPO धनबाद द्वारा दिए गए स्पष्टीकरण में वर्ष 2022 तक के नविनतम एक्चुरियल मुल्यांकन प्रतिवेदन के आधार पर पैशन निधी में लगभग रू. 47,961 करोड का एक्चुरियल घाटा (Actuarial Deficit) होने की जानकारी दी गई है।

मनहर भाई मेहता भवन, ३०३, सत्यम अपार्टमेंट, वर्धा रोड, धंतोली, नागपूर - ४४००१२
Manhar Bhai Mehta Bhawan, 303, Satyam Apartment, Wardha Road, Dhantoli, Nagpur- 440012

# శ్రీ దత్త గణేష్ మండలిలో ఘనంగా హుండీ, లడ్డు వేలం

### భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం

**మంచిర్యాల,25, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణంలోని 43వ డివిజన్ శ్రీ భగవద్గీత అధ్యయన మండలి రోడ్డులో గల శ్రీ దత్త గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హుండీ, లడ్డు వేలం పాటలను నిర్వహించారు. ఈ వేలం పాటల్లో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా వేలం పాటల్లో పాల్గొన్నారు.లడ్డు వేలం పాటలో తన్నీరు లత--తిరుపతి దంపతులు రూ.12,016లకు లడ్డును దక్కించుకున్నారు. అలాగే హుండీ వేలం పాటలో తన్నీరు సునీత--చంద్రమౌళి (సురేష్) రూ.9,016 లకు దక్కించుకున్నారు.అనంతరం సాయంత్రం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి దర్శించుకున్నారు. అనంతరం 'జై జై గణనాథా', 'బై బై వినాయక', 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు శోభాయాత్ర పురవీధుల గుండా ఉత్సాహంగా కొనసాగింది. యువత, భక్తులు నృత్యాలు చేస్తూ, టపాకాయలు కాలుస్తూ సందడి చేశారు. తమ ఇంటి ముందుకు గణనాథుని శోభాయాత్ర చేరుకున్న సందర్భంగా భక్తులు స్వామివారికి ఘనంగా స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని గణనాథుని వేడుకున్నారు.నిమజ్జన శోభాయాత్రలో వార్డు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో పురవీధులన్నీ భక్తి వాతావరణంతో సందడిగా మారాయి.ఈ కార్యక్రమంలో దూలం గురు ప్రసాద్, తన్నీరు నారాయణ, తన్నీరు రమేష్, మంత్రి సాయి, చింటూ, తన్నీరు సురేష్, తన్నీరు స్వామి, తవటం రాజా, లక్కీ తన్నీరు, విక్కీ తన్నీరు, తన్నీరు రాము, తన్నీరు శ్రీనివాస్, వద్దేపల్లి రమేష్, దేవేందర్, కిరాణం, తన్నీరు తిరుపతి, కుమార్, అభి తదితరులు, మండలి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ఐదవ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష



**జన్నారం, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలోని కబ్జా కు గురైన అల్లం వారి కుంట ను రక్షించాలని కోరుతూ గ్రామనికి చెందిన పలువురు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 160, 161 లో గల 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురై ప్రస్తుతం రెండు ఎకరాలే మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై గతంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జా కు గురైన కుంటను నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి రిపోర్ట్ ను పై అధికారులకు పంపించామని, అయినా కూడా ఫలితం లేదని అన్నారు. కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని కుంటను పరిరక్షించాలని లేనియెడల గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో సముద్రాల శంకర్, దాసరి తిరుపతి, ఆకుల మధు, రవి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం

**మూలగూడ చిన్నారి కుటుంబానికి ఆపన్నహస్తం**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఐటీడీఏ పీవో**



**ఆసిఫాబాద్ , సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన లింగాపూర్ మండలం మూలగూడ గ్రామానికి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు శుక్రవారం పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి మృతిపై విచారం వ్యక్తం చేసి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును తల్లిదండ్రులకు అందజేశారు. కుటుంబ అవసరాలకు ఆ మొత్తాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి అందాల్సిన ఇతర ప్రభుత్వ సహాయాలు, సంక్షేమ పథకాలను నిబంధనల ప్రకారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, ఏఈ (హౌసింగ్) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఖజానా అధికారిగా హమిద్దా ఖాన్



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** జిల్లా ఖజానా అధికారి గా హమిద్దా ఖాన్ శుక్రవారం ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానా అధికారిగా పనిచేస్తున్న ఆయనను డిప్యూటేషన్‌పై జిల్లా ఖజానా అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ట్రెజరీ శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హమిద్దా ఖాన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె.హరిత నేతృత్వంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఖజానా శాఖ సేవలను సమర్థవంతంగా అందించేందు కు సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానన్నారు. బాధ్యతలు స్వీక రించిన హమిద్దా ఖాన్‌ను కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చేనులో అనుమానాస్పదంగా నిల్వ ఉంచిన రెండు గైరీ చెట్లు పట్టివేత

**గైరీ చెట్టు మోట్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు**

**దర్యాప్తు చేసి సంబంధిత వ్యక్తులపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తాం**

**సిర్పూర్ (టి) ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్:**



**సెప్టెంబర్25,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఫారెస్ట్ పరిధిలోని నవ్వేగం గ్రామ పరిధిలోని ఓ ప్రాంతంలో గైరీ చెట్ల మోట్లు అక్రమంగా నిల్వ ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులకు అందిన పక్క సమాచారం మేరకు అటవీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నవేగాం గ్రామ శివారులో సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు ఆధ్వర్యంలో తనిఖీ చేయగా గ్రామానికి చెందిన దండ్రే సాయినాథ్ చేనులో అనుమానాస్పదంగా నిల్వ ఉంచిన రెండు గైరీ మొట్లు బయటపడ్డాయి. అధికారులు ఆ మొట్లను స్వాధీనం చేసుకొని దర్యాప్తు జరిపి సంబంధిత వ్యక్తులపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు.గైరీ మొట్ల రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అనుమతులు లేకుండా చెట్లు కొట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్వో హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ దండే విట్టల్‌కు ఎస్సీ విభాగం నేతల సన్మానం



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ విభాగం నూతన అధ్యక్షుడిగా నియమితులైన సుద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దండే విట్టల్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సుద్దాల శ్రీనివాస్ ప్రత్యేకంగా ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, ఎస్సీ విభాగం బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు రత్నం ఆనంద్, ప్రధాన కార్యదర్శులు సొంకాంబ్లె మిలింద్‌కుమార్, దొంగ్రి నీలయ్య, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుద్దాల ఆనంద్ పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్‌కు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన పద్మావతికి ఘన సన్మానం.



**మందమర్రి, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ):** కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతిని మందమర్రి పట్టణ, గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీ అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. వైద్య మిత్రుడు గాజుల శంకర్ కుమార్తె పద్మావతి ఎంబీబీఎస్ సీటు సాధించడంపై సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మావతికి అభినందన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. గ్రామీణ వైద్యులు, ఆర్ఎంపీ, పీఎంపీల కుటుంబాల నుంచి విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని, పద్మావతి విజయం మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్యురాలిగా ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు గోనే గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, గౌరవ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమలరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్యతో పాటు గోనే శ్రీనివాస్, గోనే సత్యం, వేముల నరసయ్య, అయిల్లా లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, నర్సింగ్ రోజు తిరుపతి, రాయమల్లు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు






**అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాల ప్రారంభం..**

**కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార, ఐకేపీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 23,900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ 1 నుంచి అన్ని కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, వెలుతురు, గోనె సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యంలో తేమ 17 శాతానికి మించకుండా, తాలు, దుమ్ము లేకుండా రైతులు తీసుకురావాలని అవగాహన కల్పించాలన్నారు. సన్న రకానికి క్వింటాలుకు రూ.500 బోనస్ వివరాలను ఫ్లెక్సీల ద్వారా తెలియజేయాలని సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరాలని ఒత్తిడి.. వేధింపులకు గురిచేస్తున్నారు



బీఆర్ఎస్ కౌన్సిలర్ కృష్ణవేణి ఆవేదన




**మంచిర్యాల/ బెల్లంపల్లి, 25,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** బెల్లంపల్లి మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్‌గా బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన తనను కాంగ్రెస్ పార్టీలో చేరాలని గత ఆరు నెలలుగా మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి భర్త దావ రమేష్ తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారని కౌన్సిలర్ కృష్ణవేణి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆసక్తి తనకు లేదని పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ తనపై వ్యక్తిగతంగా ఒత్తిడి తీసుకురావడంతో పాటు వివిధ రకాలుగా భయపెడుతూ, వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో అధికారులతో తనకు ఫోన్ చేయించి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో కలిసి ఉండవద్దని, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, అలా చేస్తే తన 6వ వార్డులో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోమని 7వ వార్డుకు చెందిన కొందరి ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత ఆరు నెలలుగా 6వ వార్డులో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని తెలిపారు. అయినప్పటికీ తాను తన బాధ్యతను నిర్వర్తిస్తూ వార్డు అభివృద్ధి కోసం మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులకు పలుమార్లు ఫోన్ చేసి సమస్యలను వివరించినా పట్టించుకోవడం లేదని, కనీసం తన ఫోన్ కాల్స్ కూడా లిఫ్ట్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కృష్ణవేణి పేర్కొన్నారు. గత ఆగస్టు నెలలో తమ 6వ వార్డుకు బొడ్డు లలితను ఆర్పీగా అందరి సమక్షంలో కొత్తగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. అయితే ఆమె ఎన్నిక చెల్లదంటూ చైర్‌పర్సన్ భర్త దావ రమేష్ తనపై ఉన్న కక్షతో ఆర్పీ లలితను కూడా చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, మెప్మా అధికారులు, కొందరు ఆర్పీల ద్వారా వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాలను పలుమార్లు లలిత కన్నీటితో తమకు చెప్పిందని తెలిపారు. అయినప్పటికీ అన్ని ఇబ్బందులను తట్టుకుని తాము ముందుకు సాగుతున్న సమయంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే ఆర్పీ లలితను పదవి నుంచి తొలగిస్తానని కొందరి ద్వారా తనకు సమాచారం పంపించారని కృష్ణవేణి ఆరోపించారు. తాను తనకు మద్దతుగా నిలవకపోతే లలితకు మరిన్ని ఇబ్బందులు కల్పిస్తానని కూడా చెప్పినట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్పీ లలితను తొలగించేందుకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఆ నోటీసుల్లో పేర్కొన్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, ఆ ఆధారాలను చూపించినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా తమను మరింత వేధింపులకు గురిచేస్తున్నారని కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎక్కడికి వెళ్లినా తమ వెంట కొంతమందిని పంపించి తాము ఎక్కడికి వెళ్తున్నాం, ఏం చేస్తున్నామనే విషయాలపై నిఘా పెట్టిస్తున్నారని, తమకు తెలియకుండా ఫొటోలు, వీడియోలు తీయించి తెప్పించుకుంటున్నట్లు తమకు సమాచారం అందుతోందని ఆరోపించారు. తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చి చైర్‌పర్సన్‌కు మద్దతు ఇప్పించుకోవడమే లక్ష్యంగా ఈ విధమైన ఒత్తిళ్లు, వేధింపులు కొనసాగుతున్నాయని కృష్ణవేణి ఆరోపించారు. తనపై, ఆర్పీ లలితపై జరుగుతున్న పరిణామాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, ఆమె భర్త దావ రమేష్ కారణమని ఆమె ఆరోపించారు. ఈ పరిణామాల కారణంగా తమకు తీవ్ర భయాందోళనలు కలుగుతున్నాయని, తమకు న్యాయం జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి సహకరించాలని కౌన్సిలర్ కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు నోటేటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ భక్తుల సుదర్శన్, కౌన్సిలర్ తాండ్ర ప్రవంతి, సిమ్రాన్, తిరుమల, వాసు, రాజకుమార్, కంపెల్లి రాజం, కీటకమల ప్రసన్న, బిడ్డల సౌజన్య, నాయకులు మదర్ తెరిసా, ఎస్ఎల్ఎఫ్ కోబీలు, సంతోషం, మల్లేశ్వరి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరాల విశ్వప్రసాద్‌రావును కలిసిన ఎస్సీ విభాగం నేతలు

**ఎస్సీ విభాగం బలోపేతానికి కృషి చేస్తా**

**ఎస్సీ సమస్యల పరిష్కారమే లక్ష్యం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి** కుమురంభీం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన అధ్యక్షుడిగా నియమితులైన సుద్దాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రత్నం ఆనందరావు శుక్రవారం మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం, ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఎస్సీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని సుద్దాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకుడు సూడాల ఆనంద్ పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ స్వాధీనం

**4గురి పై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాం-సిర్పూర్ (టి)ఎస్ఐ,డి.సాగర్**

**సెప్టెంబర్25,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) పోలీసు లకు అందిన పక్క సమాచారం మేరకు సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పెద్ద బండ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీచేస్తున్న సమయం లో హీరాపూర్ వైపు నుంచి వస్తున్న ఎం.హెచ్ 40 బిజి 0948 లారీని ఆపి తనిఖీ చేయగా ఇసుక ఉండడంతో విచారించిన పోలీసులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీకి ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవని నిర్ధారించారు.ఇసుక లారీని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్, వాహన యజమాని అబ్దుల్ మజీద్ ఖాన్, అక్రమ ఇసుక రవాణాకు సహకరించిన కాగజ్నగర్ కు చెందిన అసాద్ అదేవిధంగా హీరాపూర్ క్వారీ వద్ద ఇసుక లోడింగ్ కు సహకరించిన సతీష్ ల పై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తును కొనసాగిస్తున్నామని సిర్పూర్(టి)ఎస్.ఐ, డి.సాగర్ తెలిపారు.

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సెన్సెక్స్ 315 పాయింట్లు, నిఫ్టీ 77 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 73,525.92 (క్రితం ముగింపు 73,580.54) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత రాణించింది. ఈ క్రమంలోనే 315.20 పాయింట్ల లాభంతో 73,895.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 77.40 పాయింట్ల లాభంతో 23,140.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా